


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 245 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 12 జనవరి 2026 | వెల : 4/-




## 2026లో తొలి ప్రయోగానికి ఇస్రో సిద్ధం

- కొనసాగుతున్న కౌంట్ డౌన్
- పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌తో 'అన్వేష' ఉపగ్రహం ప్రయోగం
- శ్రీహరికోట నుంచి సోమవారం ఉదయం 10:17 గంటలకు నింగిలోకి
- రక్షణ, విపత్తు నిర్వహణలో కీలకపాత్ర పోషించనున్న 'అన్వేష'
- 'అన్వేష'తో పాటు మరో 15 ఉపగ్రహాలను మోసుకెళ్లనున్న రాకెట్

# శరవేగంగా ఫ్యూచర్ సిటీ!

- ఫ్యూచర్ సిటీ తెలంగాణ పేరుతో కొత్త వెబ్‌సైట్
- సమస్త సమాచారం అరచేతిలోనే
- సరికొత్త వెబ్‌సైట్ రూపొందిస్తున్న సర్కారు
- ఆన్‌లైన్‌లోనే అనుమతులిచ్చేలా సన్నాహాలు
- ఆన్‌లైన్ ద్వారానే అన్నీ రకాల అనుమతులు
- ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ పేరుతో వెబ్‌సైట్ ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు
- 300 ఎకరాల్లో ఏఐ సిటీ, 200 ఎకరాల్లో హెల్త్ సిటీ, 500 ఎకరాలను ఎడ్యుకేషన్ హబ్





హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న భారత్ ఫ్యూచర్ సిటీకి సరి కొత్త వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు వీలైనంత వేగంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ పేరుతో వెబ్‌సైట్ ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఐటీశాఖలోని ఓ విభాగానికి ఈ పనిని అప్పగించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ వెబ్‌సైట్ల తరహాలోనే ఈ ఫ్యూచర్ సిటీ పోర్టల్ ఉండనుంది. ఫ్యూచర్ సిటీకి సంబంధించిన సమస్త సమాచారం ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు దీని ద్వారా తెలుసుకునేందుకు సులభమైన పద్ధతిలో వీలుంటుంది. ప్రస్తుతానికి ఫ్యూచర్ సిటీ తెలంగాణ పేరుతో ఒక వెబ్‌సైట్ మాత్రం అందుబాటులో ఉంచారు. ఇందులో రకరకాల ప్రాజెక్టుల సమగ్ర వివరాలున్నాయి. - మిగతా3లో



## భారత్‌పై దాడులకు వేలమంది బాంబర్లు సిద్ధం

- కలకలం రేపుతున్న మసూద్ అజహర్ ఆడియో!
- భారత్‌పై దాడులకు సిద్ధంగా వేలాది మంది బాంబర్లు
- జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ పేరిట ఆడియో క్లిప్ వైరల్
- నిజమైన సంఖ్య చెబితే ప్రపంచం షాకవుతుందంటూ హెచ్చరిక
- సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహావేశాలు



## తమిళనాట కొత్త రాజకీయం?

- డీఎంకే-కాంగ్రెస్ పొత్తు లేనట్లేనా..
- రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పని చేసే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి.
- సీట్ల షేరింగ్ తోపాటు, అధికారంలో కూడా భాగస్వామ్యం కల్పించాలని కాంగ్రెస్ డిమాండ్
- అధికారాన్ని పంచుకునేందుకు తమ పార్టీ అధినేత, సీఎం స్టాలిన్ సిద్ధంగా లేరని ఆయన వ్యాఖ్య

# మేడారంలో భక్తుల రద్దీ



- వనదేవతల వద్ద కిక్కిరిసిన భక్తజనం
- ములుగు జిల్లా మేడారంలో పెరిగిన భక్తుల రద్దీ
- సమ్మక్క-సారలమ్మ దర్శనాలకు భారీగా తరలివస్తున్న భక్తులు
- వన దేవతల గద్దెల వద్ద కిక్కిరిసిన భక్తజనం
- సంక్రాంతి సెలవులు కావడంతో పెరిగిన రద్దీ

హైదరాబాద్

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు వన దేవతలను దర్శించుకుంటున్నారు. ఈరోజు ఆదివారం కావడం, స్కూళ్లు, కాలేజీలకు సంక్రాంతి సెలవులు రావడంతో రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా నుంచి కూడా భారీగా తరలివచ్చి జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించుకుంటున్నారు. అనంతరం ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈరోజు నుంచి వరుస సెలవులు రావడంతో భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. రద్దీ కారణంగా సమ్మక్క సారలమ్మ గద్దెల మీదకు భక్తులను - మిగతా3లో



## పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీ రద్దీ

సంక్రాంతి పండుగ నేపథ్యంలో పల్లెబాట పట్టిన పట్నం వాసులు

నిన్న ఒక్క రోజే ఏపీకి 60 వేల వాహనాలు

ఆదివారం కావడంతో ఈరోజు మరింత రద్దీ




# ఇందిరమ్మ ఇళ్లకు సంక్రాంతి కానుక

- సంక్రాంతి కానుకగా లబ్ధిదారులకు ఉపయోగపడేలా మరో కీలక నిర్ణయం
- తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతిష్టాత్మకంగా అమలు
- అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని వెంటనే ప్రారంభించిన ప్రభుత్వం
- రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లోని ప్రజలకు ఇళ్లు మంజూరు
- ఇప్పటికే లక్షలాది ఇళ్లు మంజూరు చేయగా..
- వాటిల్లో కొన్ని గృహప్రవేశాలు కూడా పూర్తి

### ఇక నుంచి లబ్ధిదారుల అకౌంట్లో మరింత వేగవంతంగా నిధులు జమ

హైదరాబాద్

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. సంక్రాంతి కానుకగా లబ్ధిదారులకు ఉపయోగపడేలా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి లబ్ధిదారుల అకౌంట్లో మరింత వేగవంతంగా నిధులు జమ కానున్నాయి. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరగకుండా మరింత వేగవంతంగా అందేలా కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఎంత వేగంగా ఇల్లు పూర్తవుతుంటే అంత వేగంగా లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు పడేలా చేయనుంది. ఈ మేరకు అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ విషయాన్ని తాజాగా ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్ల నిధులు లబ్ధిదారులకు మరింత వేగంగా అందనున్నాయి. తాజాగా రామగుండంలో డిప్యూటీ సీఎం డిప్యూటీ భట్టి విక్రమార్క పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయగా.. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్, - మిగతా3లో




## అసలు ఫైట్ మాతోనే.. బీజేపీ ఏనాటికీ ప్రత్యామ్నాయం కాదు

- పార్లమెంటు ఎన్నికల్లో గెలిచింది గాలివాటమే: కేటీఆర్
- తెలంగాణలో కాంగ్రెస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయం కాదు...
- తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తి కాదన్న కేటీఆర్
- అసలు రాజకీయ పోరు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యేనని ఉద్ఘాటన
- కాంగ్రెస్ 24 నెలల పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు
- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కేవలం గాలివాటమేనని వ్యాఖ్య
- మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమకే పట్టం కడతారని ధీమా

# అధికార పార్టీతో చిల్లిగవ్వ లాభం లేదు.. అందుకే కాంగ్రెస్‌కు నేతలు గుడ్‌బై చెబుతున్నారు

ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్‌లో చేరిన తర్వాత రాజేంద్రనగర్‌కు తీవ్ర నష్టం జరిగింది..

రాజేంద్రనగర్‌కు మెట్రో రాకుండా ఎమ్మెల్యే కుట్ర పన్నాడు..

కార్పొరేటర్ ఎన్నికల్లో గెలిచేది గులాబీ పార్టీనే..సైబరాబాద్‌కు మకుటం లాంటి ప్రాంతం మనది..పటోళ్ల కార్తీక్ రెడ్డి







**రాజేంద్రనగర్,జనవరి11(సూర్యరేఖ)** అధికార కాంగ్రెస్ పార్టీతో చిల్లిగవ్వ కూడా లాభం లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి విమర్శించారు.అందుకే కాంగ్రెస్ పార్టీకి నేతలు గుడ్ బై చెబుతున్నారని అన్నారు.బండ్లగూడ మాజీ మేయర్ శ్రీలత ప్రేమ్‌గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..గులాబీ కండువా కాప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రానికి కేసీఆరే శ్రీరామరక్ష అని జనం బలంగా నమ్ముతున్నారని తెలిపారు.అందుకే బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు జోరందుకున్నాయని అన్నారు.ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్‌లో చేరిన తర్వాత రాజేంద్రనగర్‌కు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. రాజేంద్రనగర్‌కు మెట్రో రాకుండా చేశారని మండిపడ్డారు.బండ్లగూడ ప్రాంతాన్ని హైదరాబాద్ కార్పొరేషన్‌లో వేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని పేర్కొన్నారు. సైబరాబాద్‌కు మకుటం లాంటి ప్రాంతం మనది అని వ్యాఖ్యానించారు.సైబరాబాద్ నుంచి హైదరాబాద్‌కు పోదామా అని ప్రశ్నించారు.దీనికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.మన పోరాటానికి ప్రభుత్వం దిగి రావాల్సిందేనని స్పష్టం చేశారు.కార్పొరేటర్ ఎన్నికల్లో గెలిచేది గులాబీ పార్టీనే అని కార్తీక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.చేవెళ్లలో మూడు మున్సిపాలిటీలు మనమే గెలుస్తామని..కాంగ్రెస్ పార్టీకి మూడు చెరువుల నీళ్లు తాగిపిస్తామని అన్నారు.ఇంకా మూడేళ్ల అధికారం ఉంది. ఇప్పటికైనా మంచి పనులు చెయ్..ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కు కార్తీక్ రెడ్డి హితవు పలికారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని సూచించారు.



# తమిళనాట కొత్త రాజకీయం?

ఈ ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ కొత్త పొత్తులు కలిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే సమయంలో ఇప్పటిదాకా కలిసున్న పార్టీలు దూరమయ్యే అవకాశాలున్నట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి. తమిళనాడులో అధికార డీఎంకేకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే, రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పని చేసే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. దీనికి కారణం కాంగ్రెస్ ప్రతిపాదనే అని తెలుస్తోంది. సీట్ల షేరింగ్ తోపాటు, అధికారంలో కూడా భాగస్వామ్యం కల్పించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనికి డీఎంకే అంగీకరించలేదని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్-డీఎంకే పొత్తు ఉండకపోవచ్చని తమిళనాడు మంత్రి పెరియసామి తెలిపారు. అధికారాన్ని పంచుకునేందుకు తమ పార్టీ అధినేత, సీఎం స్టాలిన్ సిద్ధంగా లేరని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేత మాణిక్కం ఠాగూర్ తమకు అధికారంలో వాటా కావాలని అడిగినా ఇందుకు డీఎంకే సానుకూలంగా స్పందించలేదు. పైగా తమిళనాడులో 1967 నుంచి ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. ఒంటరిగానే గెలిచాయని పెరియసామి అన్నారు. 2006లో డీఎంకే.. ఇతర పార్టీల మద్దతుతో అధికారం చేపట్టినప్పటికీ.. ఇతర పార్టీల నేతలకు మంత్రివర్గంలో చోటు మాత్రం కల్పించలేదు. తమిళనాడుకు సంబంధించి మద్రాస్ రాష్ట్రంగా ఉన్న సమయంలో, 1952-57 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉంది. అయితే, మెజారిటీ లేని కారణంగా అప్పుడు మాత్రమే నాన్ కాంగ్రెస్ నేతలకు మంత్రి పదవులు దక్కి, ప్రభుత్వంలో భాగస్వాములయ్యారు. మిగతా ఎప్పుడూ తమిళనాడులో ఇతర పార్టీలు ప్రభుత్వంలో ఉన్నా.. మంత్రివర్గంలో చోటు మాత్రం దక్కలేదు. ఈ నేపథ్యంలో రెండు పార్టీలు కలిసి పోటీచేసినా సరే.. కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వంలో భాగస్వామ్యం ఇవ్వడానికి డీఎంకే సిద్ధంగా లేదు. మరోవైపు.. నటుడు విజయ్ స్థాపించిన టీవీకేతో కాంగ్రెస్ పార్టీ పొత్తుకు ప్రయత్నిస్తోందనే ప్రచారం జరుగుతోంది. వచ్చే మార్చి-ఏప్రిల్ లో తమిళనాట అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.



# ప్రమాదంలో కేరళ భద్రత

తిరువనంతపురం: కేరళలో శాంతి భద్రత పైకి సాధారణంగా కన్పిస్తున్నా లోపల అనేక ముప్పులు క్రమేపీ పెరుగుతున్నాయని హోం మంత్రి అమిత్ షా అన్నారు. భవిష్యత్తులో ఇవి ప్రమాదకరంగా మారనున్నాయని హెచ్చరించారు. మలయాళ పత్రిక కేరళ కౌముది ఆదివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. "పీఎఫ్ఐ, జమాతె ఇస్లామీ, ఎస్‌డీపీఐ వంటి రాజకీయ పార్టీలు కేరళను సురక్షితంగా ఉండనిస్తాయా? ఇటువంటి బెదదలను ముందుగానే గుర్తించి, తొలగించడం బాధ్యత కలిగిన ప్రభుత్వం చేయాల్సిన పని' అని అన్నారు. పీఎఫ్ఐ కేడర్ మొత్తాన్నీ కటకటాల్లోకి నెట్టేసి, దేశాన్ని తాము సురక్షితంగా ఉంచామని చెప్పారు. తెరవెనుక ఉన్న ముప్పులను తొలగించినప్పుడే కేరళ సురక్షితంగా ఉండగలదని అమిత్ షా అన్నారు. బీజేపీ వల్లనే అది సాధ్యమని చెప్పారు.

**పద్మనాభుని సన్నిధిలో పూజలు**

కేరళలో ఒక్క రోజు పర్యటనకు గాను శనివారం రాత్రి తిరువనంతపురం చేరుకున్న అమిత్ షా ఆదివారం ఉదయమే అనంత పద్మనాభుని ఆలయానికి చేరుకున్నారు. సంప్రదాయ ధోవతి, సిల్కు శాలువాతో వచ్చిన అమిత్ షాకు ట్రావెన్‌కోర్ రాచ కుటుంబ సభ్యుడు ఆదిత్య వర్మ, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి అమిత్ షాకు ఆలయ అధికారులు పద్మనాభస్వామికి అంకితమిచ్చే సంప్రదాయ విల్లును బహూకరించారు. .

**కేరళ, బెంగాల్‌లలో ఒకేసారి ఎన్నికలు**

అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా నూతనంగా ఎన్నికైన తిరువనంతపురం బీజేపీ కౌన్సిలర్ల సమావేశంలో మాట్లాడారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలతోపాటే కేరళలోనూ ఎన్నికలు జరుగుతాయని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ఈ రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శబరిమల ఆలయంలో బంగారు తరుగు కేసుపై స్వతంత్ర సంస్థతో దర్యాప్తు చేయించాలని హోంమంత్రి అమిత్ షా డిమాండ్ చేశారు. అసలైన దోషులను కాపాడేందుకు అధికార ఎల్డీఎఫ్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఆలయ ఆస్తులనే కాపాడలేని వారు ప్రజల విశ్వాసాలను ఎలా పరిరక్షించగలరంటూ ప్రశ్నించారు.



## 2026లో తొలి ప్రయోగానికి ఇస్రో సిద్ధం



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమైంది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ) రూపొందించిన 'అన్వేష' భూపరిశీలన ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి జనవరి 12వ తేదీ ఉదయం 10:17 గంటలకు ఈ ప్రయోగం జరగనుంది. ఇందుకు సంబంధించిన 22.5 గంటల కౌంట్‌డౌన్ ఆదివారం మధ్యాహ్నం 12:17 గంటలకు మొదలైంది. 'అన్వేష' ఉపగ్రహం దేశ రక్షణ, వాతావరణ అధ్యయన రంగాల్లో అత్యంత కీలకం కానుంది. హైపర్‌స్పెక్ట్రల్ ఇమేజింగ్ టెక్నాలజీతో పనిచేసే ఈ ఉపగ్రహం భూమి ఉపరితలాన్ని అత్యంత సూక్ష్మంగా పరిశీలించగలదు. దీని ద్వారా సరిహద్దుల వద్ద పర్యవేక్షణ, వ్యూహాత్మక నిఘా కార్యకలాపాలకు కీలక సమాచారం అందుతుంది. అంతేకాకుండా, వాతావరణ మార్పులను అధ్యయనం చేయడం, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులను ముందుగానే పసిగట్టి హెచ్చరికలు జారీ చేయడంలో ఇది సహాయపడనుంది. ఈ మిషన్‌లో 'అన్వేష' ప్రధాన ఉపగ్రహం కాగా, దీనితో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కూడా ఒకేసారి నింగిలోకి పంపుతున్నారు. వీటిలో 7 దేశీయ, 8 విదేశీ ఉపగ్రహాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ 'టేక్‌మీ2స్పేస్' రూపొందించిన ఉపగ్రహం కూడా వీటిలో ఉండటం విశేషం. పీఎస్ఎల్వీ రాకెట్‌కు ఇది 64వ మిషన్. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగం జరగనుండగా, ఇస్రో శాస్త్రవేత్తలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భారత అంతరిక్ష ప్రయోగాల్లో మరో మైలురాయిగా నిలవనున్న ఈ ప్రయోగంపై దేశవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## భారత్‌పై దాడులకు వేలమంది బాంబర్లు సిద్ధం



నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ (జీవవీ) చీఫ్ మసూద్ అజహర్‌దిగా చెబుతున్న ఓ కొత్త ఆడియో రికార్డింగ్ ఆదివారం ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది. భారత్‌పై దాడులకు వేలాది మంది ఆత్మాహుతి దళ సభ్యులు సిద్ధంగా ఉన్నారంటూ అందులో చేసిన హెచ్చరికలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ ఆడియో క్లిప్ వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆడియో క్లిప్‌లో, వెయ్యి మందికి పైగా ఆత్మాహుతి బాంబర్లు ఏ క్షణంలోనైనా భారత్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగేందుకు సిద్ధంగా ఉన్నారని అజహర్ చెప్పినట్టుగా ఉంది. "వీళ్లు ఒకరు, ఇద్దరు, వంద కాదు.. వెయ్యి మంది కూడా కాదు. అసలు సంఖ్య చెబితే ప్రపంచ మీడియాలో రేపు పెను సంచలనం అవుతుంది" అని అందులో హెచ్చరించాడు. తమ యోధులు ప్రాపంచిక సుఖాల కోసం కాకుండా 'షహాదత్' (అమరత్వం) కోసం సిద్ధంగా ఉన్నారని కూడా ఆ వాయిస్ పేర్కొంది. అయితే, ఈ ఆడియో రికార్డింగ్ ఎప్పటిది, దీని ప్రామాణికత ఎంతవరకు నిజమనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. దీనిని స్వతంత్రంగా ధృవీకరించాల్సి ఉంది. ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించబడిన మసూద్ అజహర్, పాకిస్థాన్ గడ్డపై నుంచి భారత్‌పై విషం చిమ్ముతూ అనేక ఉగ్రదాడులకు కుట్ర పన్నిన విషయం తెలిసిందే. 2001 పార్లమెంట్ దాడి, 2008 ముంబై దాడులతో సహా పలు భారీ ఉగ్రవాద ఘటనలకు ఇతడే ప్రధాన సూత్రధారి. 'ఆపరేషన్ సిందూర్'లో భారత బలగాల చేతిలో భారీగా నష్టపోయిన తన సంస్థకు మళ్లీ ఊపు తేవడానికే అజహర్ ఈ బెదిరింపులకు దిగి ఉంటాడని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది కేవలం ప్రచారం కోసం చేస్తున్న ఓ ఉత్తుత్తి బెదిరింపుగానే వారు అభివర్ణిస్తున్నారు.

## పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీ రద్దీ



సంక్రాంతి పండుగకు పట్నం వాసులు పల్లెబాట పట్టారు. వరుస సెలవుల నేపథ్యంలో సొంతూర్లకు వెళుతున్నారు. దీంతో పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీ రద్దీ నెలకొంది. నిన్న ఒక్కరోజే సిటీ నుంచి ఏపీకి 60 వేల వాహనాలు వెళ్లాయని టోల్ ప్లాజా సిబ్బంది తెలిపారు. ఈ రోజు ఆదివారం కావడంతో మరింత ఎక్కువ రద్దీ నెలకొందని చెప్పారు. మరోవైపు రోడ్డు నిర్మాణ పనులతో ఏపీలోని నందిగామ వద్ద భారీ ట్రాఫిక్ జామ్ అయింది. సొంత వాహనాలలో జనం రోడ్డెక్కడంతో హైదరాబాద్- విజయవాడ రహదారిపై భారీ రద్దీ నెలకొంది. వాహనాలు నెమ్మదిగా సాగుతున్నాయి. రద్దీ కారణంగా ఏపీ వైపు వెళ్లే వాహనాల కోసం ఎక్కువ టోల్‌బూత్‌లు తెరిచారు.

## ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జ్



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ(79) ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఢిల్లీలోని సర్ గంగారామ్ హాస్పిటల్ నుంచి డిశ్చార్జి అయ్యారు. ఛాతీలో ఏర్పడిన ఇన్ఫెక్షన్ కారణంగా శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారడంతో వారం క్రితం ఆమెను ఆస్పత్రిలో చేర్పించారు. సోనియా గాంధీ పూర్తి స్థాయిలో కోలుకుని ఆరోగ్యంగా ఉన్నారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఇంటివద్దే వైద్య చికిత్సలు కొనసాగించాలని ఆమెకు సూచించామని ఓ అధికారి తెలిపారు.

# రాజేంద్రనగర్‌ను హైదరాబాద్‌లో కలపొద్దు







**రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్లను సైబరాబాద్ కార్పోరేషన్ లో కలుపాలి..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌ను కోరిన జేఏసీ నాయకులు**

**రాజేంద్రనగర్,జనవరి11(సూర్యరేఖ)**ప్రజల అభిప్రాయాలను దృష్టిలోకి తీసుకొని రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్లను హైదరాబాద్ కార్పోరేషన్ లో కలుపొద్దని,సైబరాబాద్ కార్పోరేషన్ లో కలుపాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ను రాజేంద్రనగర్ జేఏసీ తరపున పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో కోరారు.ఈ మేరకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు.డివిజన్ల పునర్విభజనలో రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసారని వివరించారు.ఎల్బీనగర్, మహేశ్వరం రాజేంద్రనగర్ శేర్లింగంపల్లి నియోజకవర్గా లతో కూడిన సైబరాబాద్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు.దీంతో పాటు రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్లను సైబరాబాద్ కార్పోరేషన్ లో కలుపాల్సిన ఆవశ్యకతను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హైదరాబాద్ కార్పోరేషన్ కలపడం వల్ల ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడిపోతామని ఎమ్మెల్యేకు వివరించారు.రాజేంద్రనగర్ జోన్‌ను సైబరాబాద్ కార్పొరేషన్‌లోనే కలపాలని,పోలీస్ డివిజన్లను కూడా సైబరాబాద్‌లోనే ఉంచాలన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి సహకరించాలని కోరారు.ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించి సీఎం దృష్టికి విషయం తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు వివరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్,పోరెడ్డి ధర్మారెడ్డి,ఎస్.వెంకటేష్,కోలన్ సుభాష్ రెడ్డి,సిపిఐ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు నర్సింహారెడ్డి డి.రమేష్ ముదిరాజ్ జహీరుద్దీన్ ముక్రంఖాన్ జీవన్ దాస్,ఎడ్లకాడి సూర్యట, చిరంజీవి చిన్న అహమ్మద్ మద్ పటేల్ గిరిబాబు సాయిగౌడ్ ఆనంద్ గౌడ్ రాజేష్ యాదవ్ భూదేవిరెడ్డి రవీందర్ దేవదాస్ జగదీష్, ఉదయ్ కిరణ్ రెడ్డి,శరత్ గౌడ్,సుమన్,శేఖర్,ఆదిత్య అశ్వక్ మైసిరెడ్డి మధు,ప్రకాష్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# 17వ రాష్ట్ర మహాసభలలో మరిన్ని ఐక్య పోరాటాలను రూపొందిస్తాం

**సిఐటియూ నాయకులు**

**మందమర్రి,జనవరి11(సూర్యరేఖ)** ఐక్యత పోరాటమే నినాదంగా ఏర్పడిన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియూ) 17వ రాష్ట్ర మహాసభలు17,18 తేదీలలో జరుగుతున్నాయని,ఈ మహాసభలలో మరిన్ని ఐక్య పోరాటాలు రూపొందించే విధంగా పలు చర్చలు తీర్మానాలు జరగనున్నాయని సిఐటియూ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ నాగరాజు గోపాల్ తెలిపారు. మందమర్రి పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో సీఐటీయూ యూనియన్ మందమర్రి బ్రాంచ్ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.వెంకట స్వామి,అల్లి రాజేందర్ ల ఆద్వర్యంలో ఆదివారం ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ నాగరాజు గోపాల్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలతో యాజమాన్యాలు కార్మిక సంఘాల ప్రాధాన్యత తగ్గించే దిశగా రాజకీయాలను ప్రోత్సహించడం సరైనది కాదని అన్నారు. కార్మికులు కష్టపడితేనే సంస్థల మనుగడ కొనసాగుతాయని, కార్మికులు లేకుంటే అధికారులు గానీ యాజమాన్యాలు గానీ ఉండవన్న సంగతి తెలుసుకోవాలని, కార్మికుల హక్కుల కోసం కార్మిక సంఘాలే పోరాటం చేస్తాయని, కార్మిక సంఘాలను బలపరచుకోవాల్సిన బాధ్యత కార్మికులకు ఉన్నదని ఇప్పటికే గెలిచిన సంఘాలు మాట్లాడిన అంశాలపై యాజమాన్యాలు సర్క్యులర్లు ఇవ్వడంలేదని ఇప్పటికైనా అన్ని సంఘాలను కలుపుకొని పోరాటం చేయాలన్నారు.మరోవైపు కొత్తగా తీసుకువచ్చిన 150 మస్టర్ల నిబంధన సర్కులర్ వలన పలువురు కార్మికులకు ఇంక్రిమెంట్ల కటింగ్, డిస్మిస్ లెటర్లు వస్తున్న కూడా యాజమాన్యంతో మాట్లాడి ఆపినామని



చెప్పిన యూనియన్లు ఇప్పటివరకు స్పందించకపోవడం సరైనది కాదని, లెటర్లు ఇచ్చిన వారందరికీ వెంటనే న్యాయం చేయాలని,ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ఓడి మస్టర్ ఇవ్వాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలకు ముందే కార్మికుల దీర్ఘకాలిక సమస్యలైన అలవెన్స్ లపై ఐటి మాఫీ, స్వంతింటి కల,మారుపేర్ల విషయంతో పాటు వారిని పెండింగ్ అంశాలపై నిర్ణయం తీసుకోవాలని లేదంటే ఎన్నికలలో తగిన బంగపాటు తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆఫీస్ బేరర్లందరూ పాల్గొన్నారు.

# మన్నె శ్రీ భజన కీర్తనల పుస్తకావిష్కరణలో పాల్గొన్న స్వామిగౌడ్,బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్,లు



**రాజేంద్రనగర్,జనవరి11(సూర్యరేఖ) :** మన్నె శ్రీ భజన కీర్తనలు పుస్తకాన్ని శాసనమండలి మాజీ చైర్మన్ కే.స్వామి గౌడ్,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్,బీజేపీ రాష్ట్ర నాయకులు అన్నపురెడ్డి బీమార్జున్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు వై.శ్రీధర్,లు రాజేంద్రనగర్ లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు.ఈ పాటల పుస్తకాన్ని రచయిత,గాయకులు,కవి మన్నె మహాత్మరావు రచించారు.108భక్తి పాటలు ఈ పుస్తకంలో ఉన్నాయి.56 సంవత్సరాలుగా మన్నె మహాత్మా రావు పాటలు,నాటికలు,ఆధ్యాత్మిక పుస్తకాలను రాస్తున్నారు.ఈ సందర్భంగా స్వామిగౌడ్,జ్ఞానేశ్వర్ ముదిరాజ్, లు మాట్లాడుతూ..మహాత్మారావు ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేలా చేస్తున్న రచనలు అందరిలో ఎన్నో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నాయన్నారు.ఆయన మంచి గాయకులని కొనియాడారు.చివరిగా మన్నె మహాత్మారావు మాట్లాడుతూ...తాను బావిత్వానికి గురై కన్నీళ్లు పెట్టుకొని,ఎంతమంది ఆప్తుల మధ్యల అందరి సహకారంతో ఇంత శక్తినిచ్చి కొట్టు అటువంటి భగవంతునికి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ ఈ పుస్తకాన్ని అంకితం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు భీమార్జున్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు వై.శ్రీధర్,కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడుశేఖర్ ముదిరాజ్,సిపిఐ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు,బాలరాజు,జేఏసీ నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అసలు ఫైట్ మాతోనే.. బీజేపీ ఏనాటికీ ప్రత్యామ్నాయం కాదు..



తెలంగాణలో బీజేపీ ఏనాటికి ప్రత్యామ్నాయం కాబోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 24 నెలల కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనకు, గత పదేండ్లలో జరిగిన అద్భుతమైన అభివృద్ధికి మధ్య తేడాను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని తెలిపారు. కచ్చితంగా మరోసారి బీఆర్ఎస్ వేపే నిలిచేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. అందుకే ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల నుంచి మొదలుకొని పంచాయతీ సర్పంచ్‌ల వరకు ప్రతి ఎన్నికల వరకు ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ వైపే ప్రజలు నిలబడ్డారని పేర్కొన్నారు. ఆదిలాబాద్, మెదక్ జిల్లాలకు సంబంధించిన జిల్లా అధ్యక్షులు, పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులతో పురపాలక ఎన్నికల సమావేశాన్ని నిర్వహించారు. ఈ రెండు జిల్లాల్లో పార్టీ అనుసరించాల్సిన మున్సిపల్ ఎన్నికల వ్యూహాన్ని, ఇతర అంశాలపై కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రెండు సంవత్సరాల కింద జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయం గాలివాటమేనని అన్నారు. ఆనాడు దేశంలోని రాజకీయ పరిస్థితులు కేవలం ద్విధృవంగా మారడం, ఎన్నడూ లేని ఒక విభిన్నమైన పరిస్థితి ఏర్పడటం వల్ల బీజేపీ గెలిచిందే తప్ప.. గతంలో కానీ.. భవిష్యత్తులో కానీ బీజేపీకి తెలంగాణలో క్షేత్రస్థాయిలో బలం లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ నేత ఘోరమైన ఓటమిని చవిచూశారని గుర్తుచేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం గాలివాటంగా గెలిచారని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ కాబోదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపై, అవినీతిపై, అక్రమాలపై 24 నెలలుగా తెలంగాణ ప్రజల పక్షాన కొట్లాడుతున్న బీఆర్ఎస్ మాత్రమే ప్రత్యామ్నాయమని తెలిపారు. మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో చేసిన అధికార దుర్వినియోగం, చెప్పిన తప్పుడు లెక్కలు అన్నీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తేలిపోతాయని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేస్తున్నప్పటికీ.. కృష్ణా జలాల నుంచి మొదలుకొని అంతర్రాష్ట్ర వ్యవహారాల్లో తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నా.. బీజేపీ ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాలకు, భవిష్యత్తుకు వ్యతిరేకులైన ఈ రెండు జాతీయ పార్టీలను, వారి తెలంగాణ వ్యతిరేక ఎజెండాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ రెండు పార్టీలకు రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. పురపాలక ఎన్నికల్లో సమిష్టిగా కలిసి కొట్లాడి కాంగ్రెస్‌పై ఘనమైన విజయం సాధించేలా ప్రయత్నం చేయాలని ఆదిలాబాద్, మెదక్ జిల్లా నాయకులకు కేటీఆర్ ఈ సందర్భంగా సూచించారు. ఇందుకోసం ఎక్కడికక్కడ కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైఫల్యాలను, హామీల అమలు మోసాన్ని ప్రజల దగ్గరికి తీసుకుపోవాలన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లోని మున్సిపాలిటీలలో ఉన్న స్థానిక పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్‌తో పాటు పార్టీ సీనియర్ నేత, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఈ సమావేశంలో పాల్గొని అనేక అంశాల పైన పార్టీ శ్రేణులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల నాటికి ఇప్పటికి బీజేపీ గ్రాఫ్ తెలంగాణలో దాదాపుగా పడిపోయిందని, రానున్న ఎన్నికల్లో పోటీ ముమ్మాటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ మధ్యలోనే ఉంటుందని పార్టీ నేతలు క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పార్టీ సీనియర్ నేతలకు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇళ్లకు సంక్రాంతి కానుక

-మొదటిపేజీ తరువాయి

కొండా సురేఖ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లపై కీలక ప్రకటన చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎంత వేగంగా పూర్తయ్యే కొద్ది అంతే వేగంతో లబ్దిదారుల అకౌంట్లో నిధులు జమ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతీవారం లబ్దిదారుల అకౌంట్లోకి డబ్బులు విడుదల చేసేలా అధికారులకు ఆయన ఆదేశాలిచ్చారు. బిల్లులు విడుదల చేయడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, వీలైనంత త్వరగా రిలీజ్ చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మంజూరు చేయగా.. ఇప్పటివరకు ప్రభుత్వం 22 వేల 500 కోట్లు విడుదల చేసింది. త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కూడా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గ్రామాల్లోని కాకుండా పట్టణాల్లోని ప్రజలకు కూడా ఇళ్లను కేటాయించేందుకు రెడీ అవుతోంది.

**రామగుండంలో పవర్ ప్లాంట్**

రామగుండంలో త్వరలో 800 మెగావాట్ల థర్మర్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వస్తుందని తెలిపారు. అటు పారిశ్రామికంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నట్లు స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అందుకోసం అన్ని రకాలుగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సింగరేణి కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా ఇప్పటికే ప్రవేశపెట్టినట్లు స్పష్టం చేశారు. కేవలం బొగ్గుకు మాత్రమే కాకుండా సింగరేణిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి పాత్ర కీలకంగా ఉందని పేర్కొన్నారు.

## ఎన్నికల నిర్వహణ ప్రక్రియ.. బెల్జియంకు తెలంగాణ సీఈఓ



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి ఎన్నికల నిర్వహణలో అనుభవాల మార్పిడి, ఉత్తమ విధానాల అధ్యయనం లక్ష్యంగా మూడు రోజుల అధికారిక పర్యటనకు బెల్జియంకు బయలుదేరారు. బెల్జియన్ ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ ఇంటీరియర్ నుంచి వచ్చిన ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియల్లో పారదర్శకత, సమగ్రత, సామర్థ్యాన్ని మెరుగుపర్చే అంశాలపై రెండు దేశాల అధికారుల మధ్య విస్తృత స్థాయి చర్చలు జరగనున్నాయని అధికారులు తెలిపారు. సీఈఓ సుధర్శన్ రెడ్డి నేతృత్వంలోని బృందంలో ఖమ్మం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి, సీఈఓ కార్యాలయ రాష్ట్ర శిక్షణ నోడల్ అధికారి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బోయపాటి చెన్నయ్య, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఈఆర్వో కంకనాల అనంత రెడ్డి, నాంపల్లి నియోజకవర్గం పోలింగ్ స్టేషన్ నం.97 బూత్ స్థాయి అధికారి వేముల ధ్రువ కుమార్ రెడ్డి ఉన్నారు. పర్యటనలో భాగంగా బెల్జియన్ ఎఫ్‌పీఎస్ ఇంటీరియర్, ఎఫ్‌పీఎస్ ఫారిన్ అఫైర్స్ ఉన్నతాధికారులతో సమావేశాలు, కేయూ లూవెన్ యూనివర్సిటీ నిపుణులతో చర్చలు, బ్రస్సెల్స్‌లోని భారతీయ రాయబార కార్యాలయంలో సేవా ఓటర్లతో పరస్పర చర్యలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ అవుట్‌రీచ్ కార్యక్రమంలో భాగమని అధికారులు తెలిపారు.

# అడవి జంతువు మాంసం స్వాధీనం

**దంతేపల్లిలో ఫారెస్ట్ పోలీస్ సంయుక్త దాడులు..**

**రామాయంపేట,జనవరి11(సూర్యరేఖ)** రామాయంపేట మండలం దంతేపల్లి గ్రామంలో అడవి జంతువుల మాంసం అక్రమంగా విక్రయిస్తున్న వారిపై అటవీశాఖ,పోలీస్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఆదివారం అడవి జంతువు మాంసం విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం అందడంతో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కుద్బుద్దిన్ ఆధ్వర్యంలో అధికారులు గ్రామానికి చేరుకుని విస్తృత తనిఖీలు చేపట్టారు.తనిఖీల సమయంలో ఓఇంట్లో నిల్వ ఉంచిన అడవి జంతువు మాంసాన్ని గుర్తించిన



అధికారులు దాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఘటనకు సంబంధించి ఇంటి యజమానిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. మాంసం ఎక్కడి నుంచి వచ్చింది,ఎవరికి విక్రయించేందుకు సిద్ధంగా ఉంచారన్న అంశాలపై ఆరా తీస్తున్నట్లు అధికారులు తెలిపారు.అడవి



జంతువుల వేట,మాంసం విక్రయం చట్టరీత్యా నేరమని,ఇలాంటి చర్యల్లో పాలుపంచుకున్న వారిపై కఠిన చర్యలు తప్పవని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు జరగకుండా నిఘా మరింత పెంచనున్నట్లు స్పష్టం చేశారు.

# చిన్న ఘణపూర్ గ్రామ పంచాయతీకి మహర్దశ




**కొల్చారం,జనవరి11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నఘణపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ తో మహర్దశ కనిపిస్తుంది.గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు ఉన్న గ్రామపంచాయతీ భవనానికి కనీసం గ్రామ పంచాయతీ కార్యాలయానికి చిన్న ఘణపూర్ గ్రామపంచాయతీ అని కూడా పేరు కూడా వేయించని దుస్థితి




నెలకొంది.నూతనంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన చందాపురం మధుసూదన్ రెడ్డి సహకారంతో ఆయన సొంత నిధులతో సుమారు నాలుగు లక్షల నుండి 5 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఇంకా గ్రామపంచాయతీలో ఫర్నిచర్, అలాగే గ్రామ పంచాయతీ ముందు స్టైల్స్ బండలు కూడా వెయ్యడం జరుగుతుందని,సర్పంచ్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.గ్రామ పంచాయతీ ముందు ఉన్న మహాత్మాగాంధీ విగ్రహాన్ని తీసి పంచాయతీ పక్కన నూతనంగా గద్దె కట్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు.గ్రామపంచాయతీని రూపురేఖలే మారాయి.పంచాయతీ భవనంలో ఇంకా వర్క్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.




గ్రామ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తప్పకుండా ఐదు సంవత్సరాలలో నెరవేరుస్తానని మధుసూదన్ రెడ్డి తెలిపారు.అలాగే చిన్న ఘనాపూర్ గ్రామంలో కోతుల సమస్య ఉందని,తన దృష్టికి వచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ. సర్పంచ్ ఎవరైనా సరే గ్రామంలో ఏదైనా సమస్యలు ఉంటే గ్రామ సర్పంచ్ పట్టించుకోవాలని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామంలో మంచినీటి సరఫరా,మోరీలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా,గ్రామంలో ఉన్న సమస్యలను తన దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తానని చిన్న ఘనపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఆదివారం ఆయన "సూర్యరేఖ"తో తెలిపారు.

# కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**యగ్గే మల్లేష్,క్యామ మల్లేష్‌లతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,జనవరి11(సూర్యరేఖ)**కురుమలంద రినీ ఏకం చేసి హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు.బోడబండలోని బీరప్పస్వామి దేవాలయం ఆవరణలో బీరలింగేశ్వరస్వామి బిఎస్కేఎస్ నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్సీ,కురుమరత్న యగ్గే మల్లేష్ కురుమ,తెలంగాణ కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేష్,లతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కురువలందరూ ఐక్యంగా ఉండి సంఘం బలోపేతానికి కృషి చేయాలని,తమ పిల్లలను చదివించుటకు అందరూ పాటుపడాలని రాజకీయంగా,ఆర్థికంగా,బలోపేతం కావాలని పిలుపునిచ్చారు.అన్ని రంగాల్లో పిల్లలను



ప్రోత్సహించి ఉన్నత అధికారులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలన్నారు.కుల బాంధవులందరూ ఐక్యమత్యంతో ఉండి మనతో పాటు కులాన్ని మంచి మార్గంలో తీసుకెళ్లాలని తెలియజేశారు.కుల సంఘాల నాయకులకు కుటుంబం బాధ్యతతో పాటు సంఘటితశక్తిగా జాతిని నడిపే రెండు బాధ్యతలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో తూముకుంట అరుణ్ కుమార్,తెలంగాణ యువత అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ కురుమ,బీరలింగగేశ్వర సేన



కురుమ సంఘం చైర్మన్ కరాటే శ్రీనివాస్ కురుమ,వైస్ చైర్మన్ మగనూరు శ్రీనివాస్ కురుమ,ప్రెసిడెంట్ ఎస్.నరసింహ కురుమ,వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్,కురుమశాలి శంకర్ బీ.శివ శంకర్,సి.శివరాజ్,జనరల్ సెక్రెటరీ ఒగ్గు శ్రీనివాస్,బాయికాడి మూర్తి ముత్యాల శివశంకర్,ఎల్కోటి సత్యనారాయణ ఉప్పల్ శ్రీను,ప్రవీణ్,సన్నీ పోతురాజు రమేష్,నామాల రాము,శేఖర్ జంటనగరాల నలుమూలల నుంచి వచ్చిన కురుమ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని ప్రాణాలకు
# తెగించి కాపాడిన క్యూఆర్ టి -1టీమ్

**క్యూఆర్ టి -1సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**కొల్చారం,జనవరి11(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం ఏడుపాయల వనదుర్గామాత దేవాలయం సమీపంలోని ఘనపూర్ అనకట్ట వద్ద,కామారెడ్డి జిల్లాకు చెందిన బసవయ్య కుటుంబ కలహాల నేపథ్యంలో ఆదివారం ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న క్యూఆర్ టి 1సిబ్బంది ఏఆర్ఎస్ఐలు శ్రీనివాస్, సాయిలు తదితర సిబ్బంది పరిస్థితిని అప్రమత్తంగా గమనించి వెంటనే స్పందించారు.ప్రమాదకరమైన నది ప్రవాహంలోకి వెళ్లి,తాడు సహాయంతో



చాకచక్యంగా వ్యవహరించి ఆవ్యక్తిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చి ప్రాణాలను కాపాడారు.ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన స్థానిక ప్రజలు క్యూఆర్టి సిబ్బంది చూపిన ధైర్యసాహసాలు, సమ



యస్ఫూర్తిని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.జిల్లా ఎస్పీ అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించి,ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడినందుకు క్యూఆర్ టి సిబ్బందిని అభినందించారు.

## ఆర్ఎస్ఎస్ కర్ర సేవకుల భారీ ర్యాలీ



**రాజేంద్రనగర్,జనవరి11(సూర్యరేఖ) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ హైదర్ గూడ నుంచి ఉప్పరపల్లి వరకు రాష్ట్రీయ సేవా సంఘం నిర్వహించిన కర్ర సేవకుల భారీగా ర్యాలీ నిర్వహించారు.పాదయాత్ర ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించారు.హైదర్గూడలో ఈ మేరకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో హైదర్గూడా నివాసి సాకేత్ కు తన కుటుంబ సభ్యులు రాష్ట్రీయ సేవా సంఘంతో పాటు హిందూ ధర్మ రక్షణ కోసం ఎప్పుడు ముందుగా నిలబడి ఉండాలని కుటుంబ సభ్యులు ఉదయాన్నే హారతి ఇచ్చి పూజా నిర్వహించి తన తల్లి స్వాతి పెద్దమ్మ సౌజన్య కలసి తిలకం దిద్ది మంగళహారతితో పూజ నిర్వహించి కార్యక్రమానికి పంపారు.

## ఉడ్మల్ గిద్ధ గ్రామంలో యూపీఎల్ సీజన్ 4 ప్రారంభం

**దామరగిద్ద,జనవరి11(సూర్యరేఖ)** క్రీడా పోటీల వల్ల మానసిక ఉల్లాసం ఆత్మవిశ్వాసం,స్నేహభావం,ఒత్తిడి తగ్గడం,శారీరిక దృఢత్వం లాంటి ప్రయోజనాలు కలుగుతాయని రిటైడ్ టీచర్,మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి అన్నారు.ఉడ్మల్ గిద్ద గ్రామంలో యూపీఎల్ సీజన్ - 4 క్రికెట్ మ్యాచ్ రిటైర్డ్ టీచర్,మాజీ సర్పంచ్,గ్రామ పెద్దలు జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు గోపాల్,పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ,సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ గ్రామ కార్యదర్శి,ఉపసర్పంచ్ తాయప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మిరెడ్డి,వీరప్ప,వార్డు సభ్యులు భీంశప్ప హన్మంతు రాములు,మహేశ్వర్ కృష్ణ,సీపీఎం నాయకులు ప్రకాష్,మల్లేష్, సీపీఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు బాల్ రాజ్,సీనియర్ క్రికెటర్ అంజి, ఆర్గనైజర్లు యం.రవి యం.నరసింహ,కిందింటి రమేష్,ఎల్.రమేష్ తో వివిధ టీమ్ ల క్యాప్టెన్లు ప్లేయర్లు,గ్రామ యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు..





**మందమర్రి,జనవరి11(సూర్యరేఖ)**మందమర్రి మండలంలోని తిమ్మాపూర్ గ్రీన్ వుడ్ సిబిఎస్ఇ పాఠశాలలో మకర సంక్రాంతి ముందస్తు పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్న సంక్రాంతి పండుగ విశేషాలు కళ్ళకు కడుతూ గ్రామీణ వాతావరణం తలపించే విధంగా సంబరాలు నిర్వహించారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులు,ఉపాధ్యాయలు ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టడంతో పాటు,ఇటుకలుతో పొయ్యి పెట్టి పొంగలి వండారు.విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి సంబరాలలో పాల్గొని సందడి చేశారు. సంబరాలలో భాగంగా విద్యార్థులు రాముడు, కృష్ణుడు,వెంకటేశ్వర స్వామి,పద్మావతిదేవి గోదాదేవి,అలివేలు మంగమ్మ,కాంతార, హరిదాసులు,వేషాధారణ పలువురిని ఆకట్టుకున్నాయి.భోగి మంటలు చేసి చుట్టు నృత్యాలు,ఆట పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. విద్యార్థులకు భోగి పళ్ళు పోసి వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఉపాధ్యాయులు దీవించారు.అనంతరం విద్యార్థులు గాలి పటాలు ఎగురు వేస్తూ ఆనందంతో సందడి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. చంద్రమోహన్ మాట్లాడుతూ...సంక్రాంతి మన సాంప్రదాయాలను, సంస్కృతిని విద్యార్థులకు రాబోయే తరాలకు పరిచయం చేయాలని ఉద్దేశ్యంతో పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ జి.భరద్వాజ నాయుడు,ఏజియం పవన్ కుమార్,విద్యార్థులకు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి,ఏవో కుద్దూస్,ఉపాద్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పీడిత వర్గాల పోరాట యోధుడు ఓబన్న







**బ్రిటిషోళ్లపై వడ్డే ఓబన్న పోరాటం వీరోచితం..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్,జనవరి11(సూర్యరేఖ)**పీడిత వర్గాల పోరాట యోధుడు వోభన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.వొడ్డె వొబన్న జయంతిని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.వొడ్డె వొబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వోబన్న జయంతి సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు దుపట్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...పీడిత ప్రజలు ఆరాధ్య దైవం,ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు వొడ్డె వొబన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. వొడ్డె వొబన్న సామాజిక సమానత్వం,శ్రమ విలువలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. సమాజంలోని పేద,బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని,యువత ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.చరిత్రను ఎంతో గొప్పదన్నారు.అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు.1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు.వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆమహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకేలు,శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగపడే దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు.మంచి పనికి తోడ్పాటునిచ్చారని,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారూ. బ్రిటిషోళ్ల పై వడ్డే ఓబన్న చేసిన పోరాటం వీరోచితమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శ్రీవడ్డే ఓబన్న 219వ జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ,వడ్డెర సంఘం ల ఆధ్వర్యంలో కలిపి కలెక్టర్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓబన్న చరిత్రను ఎంతో గొప్పదన్నారు అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు.1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆమహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకేలు,శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగపడే దుప్పట్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు.మంచి పనికి తోడ్పాటునిచ్చారని,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ జిల్లా సహాయ బిసి సంక్షేమశాఖ అధికారి వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గ సాయిలు, జిల్లా అధ్యక్షులు పెంటయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఉపాధ్యక్షులు ఎల్లయ్య నాయకులు సంపంగి వల్లెపు శ్రీను బిక్షపతి నర్సింలు మధు ఎల్లం శ్రీశైలం వెంకట్, సంతోష్,అశోక్ రమేష్ పాపయ్య వెంకట్, మహేష్, రాజు సంబంధిత అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు,వొడ్డె సంఘ నాయకులు యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## నాచారం ఓల్డ్ విలేజ్‌లో సీడీస్ జిమ్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)** నాచారం ఓల్డ్ విలేజ్‌లోని సిడిఎస్ (సీడీస్)బిల్డింగ్‌లో జిమ్‌ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం జిమ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే అందులో ఏర్పాటు చేసిన సదుపాయాలను చూసి ప్రశంసించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...నేటి వేగవంతమైన జీవనశైలిలో యువతతో పాటు అన్ని వయసుల వారు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఇలాంటి జిమ్‌ల ఏర్పాటు ద్వారా ప్రజల్లో ఆరోగ్యకర జీవనశైలి అలవడుతుందని శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నాచారం ప్రాంత ప్రజలకు ఈ సీడీస్ జిమ్ ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే సీడీస్ బిల్డింగు ఆవరణలో తొందరలోనే ఒక ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, యువకులు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు గంజి రఘునాథ్ ఆధ్వర్యంలో కార్వాన్ కేసరి హనుమాన్ దేవాలయ ప్రాంతం వేదికగా ముగ్గుల పోటీలు



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి11(సూర్యరేఖ)** స్వామి వివేకనంద163వ జయంతిని పురస్కరించుకోని భాగ్యనగర్ లోని కార్వాన్ కేసరి హనుమాన్ దేవాలయ ప్రాంతం వేదికగా12వ తేదీ సోమవారం ఉదయం గం.10.30 ని.ల నుండి గం.11.30 ని.ల వరకు మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహిచడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యుడు,కార్వాన్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గంజి రఘునాథ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గంజి రఘునాథ్ మాట్లాడుతూ. మన దేశ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకొనుటకు పరిసర ప్రాంత మహిళలు భారీ సంఖ్యలో విచ్చేసి ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని కోరుతున్నాం అన్నారు. సంక్రాంతి పండుగ పర్వదినంను పురస్కరించుకొని హిందు భందువులందరికి గంజి రఘునాథ్ భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## రాహుల్ గాంధీపై కేటీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా బోగి సాయికిరణ్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి11 (సూర్యరేఖ)** కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి నిధి కాదు కేటీఆర్ నోరు అదపులో పెట్టుకో,జరా జాగ్రత్త అని అంటూ రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిలపై డ్రామా రావు చేసిన వ్యాఖ్యలకి నిరసనగా కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లంగర్ హౌజ్ డివిజన్ యువజన నాయకుడు బోగి సాయికిరణ్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీత్,లంగర్ హౌజ్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్,మహిళా అధ్యక్షురాలు మాధవి పార్టీ శ్రేణులు కలసి లంగర్ హౌజ్ డివిజన్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద దర్నా నిర్వహించి,కేటిఆర్ బొమ్మకి ఉరివేసి,దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...సోనియా గాంధీ భిక్షతోనే కేసీఆర్, కేటీఆర్ కుటుంబం పదవులు అనుభవినాచారని విమర్శించారు.దేశ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి,దేశ ఐక్యతకు కృషి చేసారని బోగి సాయికిరణ్ పేర్కొన్నారు.

## బండి లింగమ్మ మృతి వారి కుటుంబానికి సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి,జనవరి11(సూర్యరేఖ)** బెల్లంపల్లి,మంచిర్యాల జిల్లా యాదవ సంఘం నాయకులు బండి రాజ్‌కుమార్ యాదవ్,బండి తిరుపతి యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వెనుకబడిన తరగతుల విభాగం ఉపాధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్‌ల తల్లి బండి లింగమ్మ ఈనెల 4వ తేదీన మృతి చెందారు.ఈ సందర్భంగా ఆదివారం బెల్లంపల్లి శాసనసభ్యుడు గడ్డం వినోద్ వెంకటస్వామి బండి లింగమ్మ నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య,ఎస్సీ సెల్ నాయకులు జమ్మికుంట విజయ్,అరకొండ మొండి,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో వైద్య సేవలు భేష్..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి10 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ కార్వాన్ డివిజన్ కాంటెస్టెంట్ కార్పొరేటర్,భాగ్యనగర్ యువ సంఘటన్ అధ్యక్షులు కట్ల అశోక్ ఆధ్వర్యంలో కార్వాన్ లోని శ్రీసరస్వతీ శిశు మందిర్ హైస్కూల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యఅతిథులుగా భారతీయ జనతాపార్టీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమామహేందర్,అతిధిగా బీజేపీ గోల్కొండ జిల్లా యూవ మోర్చా అధ్యక్షులు నితిన్ నాదేకర్,లు పాల్గొని ప్రారంభించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో సాధారణ వ్యాధుల వైద్య సేవలు,సాధారణ సర్జరీ వైద్య సేవలు స్త్రీ ప్రసూతి సంబంధిత వైద్య సేవలకు,ఎముకల వ్యాధులకు వైద్య సేవలు, చిన్నపిల్లలకు వైద్య సేవలు,చెవి,ముక్కు,గొంతు సమస్యలకు వైద్య సేవలు చర్మ సంబంధిత వైద్య సేవలకు,పళ్లకు సంబంధించిన ఉచిత వైద్య సేవలు అందించడం కోసం వివిధ విభాగాలకు సంబంధించి 25 మంది డాక్టర్లు, 0మంది అనుబంధ సిబంది పాల్గొని భారీగా విచ్చేసిన ప్రజలకు సేవలందించారని కట్ల అశోక్ పేర్కొన్నారు.

## మైనారిటీ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గాన్నికి సన్మానం..



**నిజాంపేట,జనవరి11(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించుకున్నటు వంటి ఈద్గా కబ్రిస్తాన్ ప్రారంభించారు.అలాగే గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి గ్రామ సర్పంచ్ ఆకుల షేరి సప్న రమేష్,ఉపసర్పంచ్ అంజిరెడ్డి,తో పాటు పాలకవర్గాన్ని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు షేక్ యూసఫ్, ఎండి సిరాజ్,ఎండి బాబాషేక్,ఇమామ్ సాబ్, ఉస్మాన్,రషీద్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నాలుగవ వార్డ్ అభివృద్దే లక్ష్యం..

**వార్డు సభ్యురాలు తాళ్లపల్లి సంధ్య కిషోర్ గౌడ్..**



**నిజాంపేట,జనవరి11 (సూర్యరేఖ)** నాలుగవ వార్డ్ లో అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని 4వవార్డ్ సభ్యురాలు తాళ్లపల్లి సంధ్యా కిషోర్ గౌడ్ అన్నారు.ఈ మేరకు ఆదివారం గ్రామ పంచాయతీ డబ్బులతో వీధిలైట్లు వేయించారు. ఇంటి పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ సహకరించాలని,ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో వాటర్ మెన్ దేవుని రాజు,కిషన్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళ సంఘం ఆద్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**నాంపల్లి,హైదరాబాద్,జనవరి11(సూర్యరేఖ)** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కార్వాన్ నియోజకవర్గం కార్వాన్ ప్రాంతంలోని హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళ సంఘం ఆద్వర్యంలో బ్రహ్మంగారి దేవాలయం ప్రాంగణంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రసిడేంట్ ముత్యాల బాస్కర్ సూచనల మేరకు అద్యక్షులు నామని రాజు,మహిళా కమిటీ అధ్యక్షురాలు దుర్గారాణి,మహిళా కమిటీ వర్కింగ్ ప్రసిడేంట్ బి.స్వాతి పాలకమండలి బృందం పర్యవేక్షణలో పండుగ విశిష్టతను చాటిచెప్పే విధంగా 2026 ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ముగ్గుల పోటీలలో న్యాయనిర్ణేతలుగా సునీత,వరలక్ష్మిలు పాల్గొని విజేతలుగా నిలచిన వారికీ మొదటి బహుమతి పట్టుచీరను విద్యావతి రెండవ బహుమతి వెండి నాణెమును పి.రీమా, మూడవ బహుమతి రూ.1500.ల నగదు





పురస్కారంను మీనాక్షిలు కైవసం చేసుకొన్నారు. వారితో పాటు పోటీలో పాల్గొన్న 40మంది మహిళకి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. పరిసర ప్రాంత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేసినందుకు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రామంతపూర్ మాల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ 2026ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)**దరామంతాపూర్ మాల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. రామంతపూర్ ఓల్డ్ రామంతాపూర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...మాల సంఘం చేపడుతున్న సామాజిక,సాంస్కృతిక కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి సంఘాలు ఐక్యతతో ముందుకు రావాలని సూచించారు.నూతన సంవత్సర క్యాలెండర్ అందరికీ శుభాకాంక్షలు అందిస్తూ మంచి కార్యక్రమాలకు దోహదపడాలని ఆకాంక్షించారు.ప్రజా ఉపయోగ కోసం చేపట్టే ఏ కార్యక్రమానికైనా తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు,బీజేపీ నాయకులు,సుప్ర ఫౌండేషన్ చైర్మన్ గడ్డం సాయి కిరణ్,వల్లపు జగన్ యాదవ్,ఇండియన్ యూత్ కాంగ్రెస్ మాజీ కోఆర్డినేటర్ దర్శనాల వినోద్ కుమార్, మాల సంఘం అధ్యక్షుడు బాబురావు, మాల సంఘం నాయకులు సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ గుట్ట వద్ద మంచినీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తాం





బీఆర్ఎస్ సీనియర్ నేత గుడి మధుసూదన్ రెడ్డి

**చిలుకానగర్,జనవరి11(సూర్యరేఖ)**చిలుకానగర్ గుట్ట శ్రీఆంజనేయస్వామి ఆలయ పరిసర కాలనీల వాసులు గత కొంతకాలంగా తీవ్రమైన మంచినీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు.ఈ విషయాన్ని స్థానికులు శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయం ధర్మకర్త,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా,ఆయన తక్షణమే స్పందించారు.ఫోన్ ద్వారా సమస్యను తెలుసుకున్న మధుసూదన్ రెడ్డి వెంటనే బస్తీలలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.సమస్య తీవ్రతను ఫోన్ ద్వారా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వివరించి సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి 10 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.పండుగ దృష్ట్యా ప్రజలకు ఇబ్బంది కలగకుండా,మంచినీటి సరఫరా సమయాన్ని మరో 2నుండి3గంటలు పెంచాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు గతంలో కూడా వీధి స్తంభాలు,స్ట్రీట్ లైట్ల సమస్యను పరిష్కరించినందుకు గుడి మధుసూదన్ రెడ్డికి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లె నర్సింగరావు, కొంపల్లి రాజుకుమార్,ఫోటోల రాజు,సంతోష్,అనిల్, యాదయ్య సర్వరాజ్, వేణు,అధిక సంఖ్యలో మహిళలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# శ్రీతిరుమల స్వామి ఆలయాన్ని సందర్శించిన మాధవనంద సరస్వతి

**నిజాంపేట,జనవరి11(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీతిరుమల స్వామి ఆలయాన్ని ఆదివారం కర్ణాటక బసవకల్యాణ్ పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతీ స్వామి ఆలయాన్ని సందర్శించారు.దేవాలయ ప్రాంగణంలో చేపట్టే అభివృద్ధి పనులుయాగశాల,వసతి గృహాలు కోనేరు అభివృద్ధి పనులు ధ్వజస్తంభ నిర్మాణ ఏర్పాటు కోసం ఆలయ నిర్వాహకులకు పలు సూచనలు చేస్తూ ఉత్తర ద్వారా దర్శనం చేసుకునే ఆలయానికి మరికొన్ని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏవో రవికుమార్,ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి ఆలయ పూజారివెంకట రామ్మోహన్ శర్మ అబ్బారెడ్డి డైరెక్టర్ బాజా రమేష్,ఎల్లా గౌడ్,కాకి రాజయ్య శ్యామ్ పురోహితులు లక్ష్మణ శర్మరామ్మోహన్ శర్మ విశ్వేశ్వర శర్మ,సంతోష్ శర్మ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలి..

ఎస్ఐ రాజేష్



**నిజాంపేట,జనవరి11 (సూర్యరేఖ)** సంక్రాంతి సెలవు నేపథ్యంలో నిజాంపేట మండల పరిధిలోని గ్రామాలలో తల్లిదండ్రులు తమ తమ పిల్లలపై దృష్టి సారించాలని నిజాంపేట ఎస్సై రాజేష్ అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించినందున గాలిపటాలు ఎగరవేసే పిల్లలు చైనా మాంజను ఉపయోగించే వద్దన్నారు.చైనా మంజా ద్వారా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని మాంజను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిందన్నారు.అలాగే చెరువులు కుంటలు నిండుకుండలా ఉన్నాయని స్నేహితులతో పిల్లలు సరదాగా చెరువులోకి ఈత కు అని వెళ్లి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని గ్రామాల్లోని తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాలన్నారు.ఈ పండుగ సొంత ఊర్లోకి వెళ్లేవారు తప్పకుండా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## రాంపూర్ లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..



**నిజాంపేట,జనవరి11(సూర్యరేఖ)**మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ క్రికెట్ పోటీల్లో గెలుపొంది విజేతలకు ప్రథమ బహుమతిగా 10,016, ద్వితీయ బహుమతి,కి 5,016,అందించినట్లు తెలిపారు.ఈ టోర్నమెంట్ లో వివిధ గ్రామాల యువకులు పాల్గొని మీ క్రీడా స్ఫూర్తిని చేట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్,వార్డు సభ్యుడు సతీష్ గౌడ్, గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న ఆలోచనతో అందరిని మెప్పించిన రైతు...



**నిజాంపేట,జనవరి11(సూర్యరేఖ)** యాసంగి ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి.ఎక్కడికక్కడ దుక్కు దున్నే పనులలో ట్రాక్టర్లు బిజీగా మారాయి.ఒక పొలం నుంచి మరో పొలానికి వెళ్లాలంటే ప్రధాన రహదారులపై ప్రయాణించాల్సి వస్తుంది.ఈ నేపథ్యంలో నిజాంపేట మండల కేంద్రంలో గ్రామ రైతు దండు కర్ణాకర్ రోడ్డుపై దమ్ము చక్రాలతో వెళితే రోడ్డు ధ్వంసం అవుతుందని రైతు తన ట్రాక్టర్ దమ్ము చక్రాలు రోడ్డుపై పడకుండా మరో ట్రాక్టర్ కు కట్టి తీసుకెళ్లాడు.రోడ్డుపై ఇనుప చక్రాలు పడకుండావెళ్తున్న ట్రాక్టర్ ను స్థానికులు ఆసక్తిగా గమనించారు.ప్రతి ఒక్కరూ ఆరైతు మాదిరిగా బాధ్యత ఆలోచిస్తే రోడ్లు పాడు కావని స్థానికులు అంటున్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం..

**కాంటాక్ట్ నంబర్ 08506281182.**

**జనవరి 12వ తేదీ,సోమవారం రోజు11:00 నుండి 12:00 వరకు.**




**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి11 (సూర్యరేఖ)** ప్రజలసమస్యలను తెలుసుకోవడం పరిష్కరించడంలో భాగంగా సోమవారం12వ, తేదీన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ప్రజలు, పిర్యాదుదారులు కాల్ చేయాలనుకునే వారు ఎస్పీ ఆఫీస్ నంబర్: 0850 6281182కు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు కాల్ చేయాలని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా ప్రజలతో మాట్లాడి ఫిర్యాదులు,సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచిస్తారు.ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

# నేడే మెగా రక్తదాన శిబిరం, జాతీయ అవార్డుల కార్యక్రమం

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**

**కామారెడ్డి,జనవరి11(సూర్యరేఖ)**కామారెడ్డి రక్తదాతల సమూహం19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వివేకానంద జయంతి సందర్భంగా లక్ష్మీదేవి గార్డెన్స్ నిజాంసాగర్ రోడ్డులో సోమవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగారక్తదాన శిబిరం,మధ్యాహ్నం ఒకటి గంటల నుండి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మరియు జాతీయ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని




ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అహ్మద్,లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసే రక్త దాతలకు ప్రశంసా పత్రాలను కామారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి,ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తోపాటు మరికొంతమంది అతిధులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం దొరకక ఇబ్బందులు పడుతున్నారని వారి ప్రాణాలను కాపాడడానికి కామారెడ్డి జిల్లా యువత ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు వేద ప్రకాష్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్,పర్ష వెంకటరమణలు పాల్గొన్నారు.

# మహమ్మద్ రఫీక్ చొరవతో ఇంద్రనగర్ లో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు





**ప్రజా బాట కార్యక్రమంలో సమస్యల పరిష్కారం.. మహమ్మద్ రఫీక్**

**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)**రామంతపూర్ ఇందిరానగర్ లో గత ఐదు రోజుల క్రితం రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ ప్రజా బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించారు.పాత విద్యుత్ స్తంభాలను మార్చాలని స్థానికులు మహమ్మద్ రఫీ విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.మహమ్మద్ రఫీక్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సమస్య పరిష్కరించాలని అధికారులను కోరగా వెంటనే ఆదివారం 4కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు.విద్యుత్ అధికారి రామంతపూర్ ఏ.ఈ. లావణ్య,లైన్ ఇన్స్పెక్టర్ సారయ్య,లు రఫిక్ తో పాటు వహించిన ప్రజాబాట కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వమైన ఆదరణ లభించింది.కాలనీ ప్రజలు, తమ కష్టసుఖాలను మాతో పంచుకున్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ... సమస్యలన్నిటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ప్రజా బాటలో విద్యుత్ స్తంభాలను మార్చాలని కోరగా వెంటనే నాలుగు విద్యుత్ స్తంభాలను నూతనంగా ఏర్పాటు చేయించిన మహమ్మద్ రఫీక్ ను కాలనీవాసులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీవాసులు పూస సత్తయ్య,ఆదినారాయణగౌడ్ వినయ్,పూస బాలరాజ్,అంగాల సందీప్,బేస్తా భాస్కర్,మొగిలి లింగం,లఘుసాని శ్రీనివాస్ గౌడ్,మహమ్మద్ నయీమ్,రాజ్ కుమార్,బుగ్గ పరమేష్,సూరి,ఐకాన్ మధు,స్వామి సాయి,సూరి టి.రాజు,రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన ఊరికి రుణం తీర్చుకోవటం కోసం చంద్రుపట్లలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరం





**కీ,శే,కాటమనేని ముత్తయ్య ద్రౌపది జ్ఞాపకార్థంతో ఉచిత ఆరోగ్య శిబిరం..**

**ఖమ్మం,జనవరి11(సూర్యరేఖ)**కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీలో నిరుపేదలకు పట్టణాలకు వెళ్లి ఆరోగ్యం చూయించుకోలేక పల్లెల్లోనే నివసిస్తున్న వారిని చూసి చెల్లించి పోయిన కాటంనేని వంశస్థులు కాటమనేని ముత్తయ్య ద్రౌపతి జ్ఞాపకార్థంతో హైదరాబాద్ నుండి సుమారు 50మంది ప్రత్యేక వైద్య నిపుణులుతో చంద్రుపట్లలో ఉచిత మెగా వైద్య నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కాటమనేని విజయలక్ష్మి,ప్రముఖ న్యాయవాది కాటమనేని రమేష్ తదితర ప్రముఖులు పాల్గొని క్యాన్సర్ గుండె జబ్బులు,శ్వాసకోశ వ్యాధులు వంటి మహామారి జబ్బును ప్రాథమిక దశలోనే గుర్తించి వారికి సరి అయిన మందులు అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంపుని నిర్వహించడం జరిగింద ని తెలిపారు.శరీరంలోని అన్ని భాగాలకు సంబంధించిన వైద్య నిపుణులు హైదరాబాద్ బసవతారక క్యాన్సర్ వ్యాధి నిపుణులు ఉస్మానియా గుండె వ్యాధి నిపుణులు,క్యాంపులో ఉన్నారని మీరు ఎటువంటి జబ్బునైనా ప్రాథమిక స్థాయిలో గుర్తించి వాటికి సరిహైన వైద్యం అందించడంతో



ఆ జబ్బులు శాశ్వతంగా తగ్గిపోతాయని ఆ ఉద్దేశంతోనే ఈ క్యాంపు నిర్వహించామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఏఎస్,ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్, శిబిరంలో పరీక్షించి పేదలకు ఉచిత వైద్య సౌకర్యం అందించటం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్ గా పాఠశాల,విద్యార్థిని విద్యార్థులను,గ్రామపంచాయతీ సిబ్బందితో విజయవంతంగా నిర్వహించటం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, వల్లభనేని రవి,ఉప సర్పంచ్ పైళ్ల రాధాకృష్ణ,వార్డు సభ్యులు గ్రామ యువకులు,గ్రామపంచాయతీ సిబ్బంది రాజశేఖర్,అంగనవాడి ఆశా వర్కర్లు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## కలెక్టరేట్ లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు.



**కామారెడ్డి,జనవరి11(సూర్యరేఖ)**స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు.ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.వడ్డె ఓబన్న చిత్రపటానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)విక్టర్ ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు.అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ...రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు.వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ శాఖ అధికారి జయరాజ్,సహాయ సంక్షేమ అధికారి చక్రధర్,ఒడ్డెర సంఘ నాయకులు ఎల్లయ్య,శ్రీనివాస్, ఆయా సంఘాల ప్రతినిధులు కొత్తపల్లి మల్లయ్య, నాగభూషణం నరేశ్ పవన్ స్వామి అశ్వాక్, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవర వంశీ చేతుల మీదుగా స్వామి వివేకానంద క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి11(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి,నేషనల్ యూత్ డేను పురస్కరించుకొని తాళ్లగడ్డలోని రాజలింగయ్య కబ్బడి స్టేడియంలో రెండు రోజులపాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్ ను భారతీయ జనతాపార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ..కార్వాన్,నాంపల్లి నియోజకవర్గాల యువతను ప్రోత్సహించాలని ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతోందని 12వతేది ఫైనల్ పోటీలు జరుగుతాయని దేవర వంశీ పేర్కొన్నారు.

## గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ గాయం రమేష్



**ఖమ్మం,జనవరి11(సూర్యరేఖ)**పెనుబల్లి మండలం,మండాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి.గ్రామ ప్రజల కనీస అవసరాలను తీర్చడమే లక్ష్యంగా నూతన సర్పంచ్ గాయం రమేష్ విశేష కృషి చేస్తున్నారు.ఇందులో భాగంగా,పెద్దూరు 3వ వార్డులో దశాబ్దాలుగా నెలకొన్న తాగునీటి సమస్యకు నేటితో పరిష్కారం లభించింది.పెద్దూరు 3వ వార్డులోని గడ్డం అంజయ్య ఇంటి నుండి ఓరుగంటి సత్యం ఇంటి వరకు ఉన్న సుమారు 10 ఇళ్లకు సరైన పైప్‌లైన్ సౌకర్యం లేక గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారు.ఈ విషయాన్ని స్థానిక ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తక్షణమే స్పందించారు.తన సొంత చొరవతో నిధులు మంజూరు చేయించి, నూతన పైప్‌లైన్ పనులను పూర్తి చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.. “.గ్రామంలో ప్రతి ఇంటికి మౌలిక వసతులు కల్పించడమే నా ప్రథమ ప్రాధాన్యత.సమస్యలు ఏవైనా ఉంటే ప్రజలు నేరుగా నన్ను సంప్రదించవచ్చు అన్నారు.సకాలంలో స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించినందుకు 3వ వార్డు ప్రజలు సర్పంచ్ గాయం రమేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..**

**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి కుంట,సీతారామ కాలనీలో ఏర్పాటు చేసిన మెగా ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... కుమ్మరి కుంటలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏదుల కొండల రెడ్డి,సీతారామ కాలనీలో రామాంజనేయులు శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల ఏర్పాట్లు ఎంతో అంగరంగ వైభవంగా చేశారని బస్తీ వాసులు వేసిన ముగ్గులు సాంప్రదాయ బద్ధంగా ఉన్నాయని మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీసే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి



సానుకూల సందేశాన్ని ఇస్తాయని,సాంప్రదాయ కలలకు ప్రోత్సాహం అందిస్తాయని,మహిళలకు వేదిక కల్పిస్తుందని నిర్వాహకులను కార్పొరేటర్ అభినందించారు. ముగ్గుల పోటీల్లో అనేకమంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారని రంగురంగుల ముగ్గులతో అందరినీ ఆకట్టుకున్నాయని అన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ విజేతలకు నగదు బహుమతులు అందజేయడం చాలా సంతోషంగా



ఉందని అన్నారు.బస్తీ వాసులకు అడ్వాన్స్ గా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,శ్యామ్,బాలు,బస్తీ వాసులు సదానంద్ చారి,సోమేష్,సురేష్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల బహుమతి ప్రధానం చేసిన గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మినగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన ఆడపడుచులకు నగదు బహుమతులను,పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు.అలాగే కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు,కాలనీ వాసులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగలక్ష్మినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారులు పీజీ.సుదర్శన్,హమాలీ శ్రీనివాస్, సిహెచ్.మల్లేష్ ఎం.రంగారెడ్డి,ఎం.సాయికృష్ణ,కాలనీ అధ్యక్షులు తోట నవీన్ గౌడ్,ఉపాధ్యక్షులు ఎం.మాధవ్ రెడ్డి వి.శివ కుమార్,ప్రధాన కార్యదర్శి సి.కిశోర్ సంయుక్త కార్యదర్శి డి.శ్రీనివాస్ రెడ్డి,ఎ.శ్రీధర్ బాబు,కోశాధికారి ఎస్.నరేందర్ రెడ్డి,కె.అరుణ్ స్థానిక మహిళలు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి మహమ్మద్ రజాక్ ను బహిష్కరించిన అధిష్టానం

**ఉత్తర్వులు జారీ చేసిన డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్**

**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)** మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డిల ఆదేశాల మేరకు రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నుండి మహమ్మద్ రజాక్,ను బహిష్కరిస్తూ రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని ఇంతటి వారైనా క్రమశిక్షణ ఉల్లంఘిస్తే పార్టీ నుండి బహిష్కరించ బడతారని రఫీక్ పేర్కొన్నారు.ఇక నుండి కాంగ్రెస్ పార్టీకి మహమ్మద్ రజాక్ ఇలాంటి సంబంధం లేదని ఉత్తర్వులు జారీచేసిన రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ మీడియాతో మాట్లాడుతూ...పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరించినందుని అతన్ని పార్టీ నుంచి బహి ష్కరిస్తున్నట్లు వెల్లడించారు.పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన



Ramanthapur division congress committee
Ramanthapur, Uppal, Hyderabad-500013

**Suspension Order**

Date:- January-11-

the orders of Malkajgiri District Congress Party President **Vajresh Yadav** and On the orde
pal Constituency Congress Party In-charge **Mandamula Parameshwar Reddy**,
nanthapur Division congress President **Mohammad Rafeeq** who issued an order susper
Mohammad Razak from the Congress Party, will be expelled from the party even though he
ciplined party of the Congress party and with immediate effect and until further notice, o
your continued inactivity and failure to discharge the responsibilities entrusted to you issu
tement stating that Mohammad Razak has no such relationship to the Congress party.

nce, the Disciplinary Action Committee, has decided to suspend you from the Congress I
ping in view of your anti-party activities.

**Mohammad Rafeeq**
**President**
Ramanthapur division congress comr

వారిని వాటి నుంచి బహిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. పార్టీ వ్యతిరేక



కార్యకలాపాలకు పాల్పడినందునే అధిష్టాన వర్గం ఈనిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

# బిజెపి మహిళ మోర్చ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**నాంపల్లి,హైదరాబాద్,జనవరి11(సూర్యరేఖ)** లంగర్ హౌస్ లోని ప్రసిద్ధ సంఘం రామాలయం వద్ద గల రామ్ లీలా మైదానంలో సంక్రాంతి పర్వదినంను పురష్కరించుకొని భారతీయ జనతా పార్టీ లంగర్ హౌస్ డివిజన్ మహిళ మోర్చ ఆధ్వర్యంలో దేశ,సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగిందని లంగర్ హౌస్ డివిజన్ మహిళ మోర్చ అధ్యక్షురాలు కేంసారం సరళ రవికుమార్ తెలిపారు.ముగ్గుల పోటీలలో పాల్గొని విజేతలు దేవరకొండ లక్ష్మిలహరి మొదటి బహుమతి, లలిత రెండవబహుమతి, చిన్నారి హైందవి మూడవ బహుమతి గెలుచుకున్నారు. వీరితోపాటు పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకి బహుమతులను అందజేశారు.పరిసర ప్రాంతం నుండి పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేసిన మహిళలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళ మోర్చ ప్రధాన కార్యదర్శిని లలిత,సక్కుబాయి లక్ష్మి,బీజేపీ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, ఇంద్ సేనరెడ్డి గోవర్దన్,వినయ్ సింగ్,కైశెట్టి శ్రీనివాస్



నర్సింహారెడ్డి పూర్ణ చంద్ర నాగేంద్రప్రకాష్ రెడ్డి, పాండు,తదితరులు పాల్గొన్నారు.

## నాచారం హెచ్ఎంపినగర్ డివిజన్లో ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎల్విఎస్ఎస్ ప్రభాకర్



**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ నాచారం హెచ్ఎంటినగర్ డివిజన్లో అన్నపూర్ణ కాలనీలో ముగ్గుల పోటీ కార్యక్రమం జిల్లా అధికార ప్రతినిధి పోతదని గోపాల్ గౌడ్,డివిజన్ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముగ్గుల పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేయడం జరిగింది. మొదటి బహుమతి జోష్నా,రెండవ బహుమతి కె.మంజుల,మూడో బహుమతి,జి. అండాలు కార్యక్రమము డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల వాణి,సీనియర్ నాయకుడు గంధ మల్లగోపి చొరవతో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి , ఉపాధ్యక్షుడు వెంకటనాయక్,రమేష్,సురేందర్, శ్రీనివాస్ యాదవ్,శేఖర్ గుప్తా,కాందారి వెంకటేష్ , సంపత్,పార్వతి మరియు ఇతర నాయకులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ కార్యదర్శి ఓంప్రకాశ్ ధన్ కర్ ను సత్కరించిన దేవర శ్రీనివాస్..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి11(సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన జీరామ్ జీ అవగాహనా సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅథితిగా పాల్గొన్న బిజెపి జాతీయ కార్యదర్శి ఓంప్రకాశ్ ధన్ కర్ ను బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా అద్యక్షులు బస్వాపూరం లక్ష్మీ నర్సయ్య,పాపన్నగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధువులకు హృదయపూర్వక దివ్య నమస్కారములు..

**శ్రద్ధ శ్రీయోగాచార్యులు,ఆయుర్వేద వైద్య నిపుణులు షేక్ బహార్ అలీ,పీస్ యోగవిద్యాలయం..**

**ఖమ్మం,జనవరి11(సూర్యరేఖ(** ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ నెల 18తేదీ నుండి 31వ తేదీ వరకు14 రోజులు పాటు ఉచితంగా ఆన్లైన్ ద్వారా యోగ,ఆయుర్వేదం,ప్రకృతి వైద్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.ఈ శిక్షణా తరగతుల్లో యోగా ప్రాణాయామం, ధ్యానం, ఆయుర్వేదము ప్రకృతి వైద్యం,ఫుడ్ & న్యూట్రిషన్ గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. దీనిలో విద్యార్థిని,విద్యార్థులు బాలబాలికలు,యువతి యువకులు,మహిళ మహారాణులు,పురుషులు, పెద్దలు,అనారోగ్యలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వాట్సప్ ద్వారా ఒక గ్రూపుని తయారు చేయడం జరిగింది.ఈ గ్రూపు లింకుని మీ అందరికీ పంపించడం జరుగుతుంది.దీని ద్వారా మీరు ఉచిత ఆన్లైన్ యోగా శిక్షణలో జాయిన్ అవ్వాలని తెలిపారు.యోగా నేర్చుకోవాలని తపనతో ఉంటే ఈ గ్రూపులో జాయిన్ కావాలని సూచించారు.ఈ 14 రోజుల్లో యోగా శిక్షణలో తప్పకుండా 10 క్లాసులు అటెండ్ అవ్వాల్సి ఉంటుంది. అటెండ్ కాకపోతే 100రూపాలు జరిమానా కట్టవలసి ఉంటుంది.దీనికి సిద్ధంగా ఉంటేనే ఈ ఆన్లైన్ యోగ శిక్షణ శిబిరంలో పాల్గొనాలని యోగాచార్యుడు షేక్.బహార్ అలీ తెలిపారు.ఈ ఫోన్ నెంబర్ 7396126557 నమో చేసుకోవాలని కోరారు.

## బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు..

**నాంపల్లి,జనవరి11(సూర్యరేఖ) :** నగరం లంగర్ హౌస్ లోని ప్రసిద్ధ సంఘం రామాలయం వద్ద గల రామ్ లీలా మైదానంలో సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ లంగర్ హౌస్ డివిజన్ మహిళ మోర్చ ఆధ్వర్యంలో దేశ,సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగిందని లంగర్ హౌస్ డివిజన్ మహిళ మోర్చ అధ్యక్షురాలు కేంసారం సరళ రవి కుమార్ తెలిపారు.ముగ్గుల పోటీలలో పాల్గొని విజేతలు దేవరకొండ లక్ష్మి లహరి మొదటి బహుమతి,లలిత రెండవబహుమతి,చిన్నారి హైందవి మూడవ బహుమతి గెలుచుకున్నారు.వీరితోపాటు పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకి బహుమతులను అందజేశారు.పరిసర ప్రాంతం నుండి పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేసిన మహిళలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళ మోర్చ ప్రధాన కార్యదర్శిని లలిత సక్కుబాయి,లక్ష్మి,బీజేపీ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్,ఇంద్రసేన రెడ్డి గోవర్ధన్ వినయ్ సింగ్,కైశెట్టి శ్రీనివాస్,నర్సింహారెడ్డి,పూర్ణ చంద్ర,నాగేంద్ర ప్రకాష్ రెడ్డి,పాండు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో శ్రీచిత్తారమ్మ బ్రహ్మోత్సవాలు

**23 నుంచి 26వరకు వైభవంగా నిర్వహణ..**

**సగర సంఘం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ..**



**రామాయంపేట,జనవరి11(సూర్యరేఖ)** భక్తి సాంప్రదాయం సమైక్యతకు ప్రతికగా నిలిచే శ్రీ చిత్తారమ్మ బ్రహ్మోత్సవాలు రామయంపేటలో ఘనంగా నిర్వహించనున్నారు.సగర సంగం ఆధ్వర్యంలో ఈ నెల 23శుక్రవారం నుంచి 26 సోమవారం వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.అమ్మవారి శతకట అభిషేకం నుంచి పల్లకి సేవ శాంతి కళ్యాణం బోనాల ఊరేగింపు అన్నదానం వరకు నాలుగు రోజులపాటు రామాయంపేట పట్టణం భక్తి వెలువతో ఉప్పొంగ నుంది.రామాయంపేట పట్టణంలోని శ్రీచిత్తారమ్మ దేవాలయంలో నిర్వహించనున్న అమ్మవారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను సగర సంఘం సభ్యులు ఘనంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీచిత్తారమ్మ బ్రహ్మోత్సవాలు ఈ నెల 23శుక్రవారం నుంచి 26సోమవారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల ప్రారంభంగా 23శుక్రవారం ఉదయం 5:30 గంటలకు అమ్మవారికి శతకటాభిషేకం, గణపతి పూజ పుణ్యాహవచనం అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట,నిత్య బలిహారలు తీర్థప్రసాద వితరణ,ఆశీర్వచనం వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.24 శనివారం నిత్యపూజలతో పాటు చండీ హోమం నిర్వహించనుండగా,సాయంత్రం 6:30 గంటల నుంచి అమ్మవారి పల్లకి సేవ ఊరేగింపు ఘనంగా సాగనుంది.అనంతరం నిత్య బలిహారలు, తీర్థప్రసాద వితరణ,ఆశీర్వచనం కార్యక్రమాలు జరుగుతాయి.25 ఆదివారం నిత్య పూజల అనంతరం ఉదయం 11:05 గంటలకు అమ్మవారికి శాంతి కళ్యాణం నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 5:30 గంటలకు సగరుల ఇళ్ల నుంచి అమ్మవారికి బోనాలు తీసుకువచ్చే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.26 సోమవారం ఉదయం 5:30 గంటల నుంచి నిత్య పూజలు, మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.సాయంత్రం 5:30 గంటలకు బోనాలు సగరుల సగృహప్రవేశాలకు చేరుకునే కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భం గా సగర సంఘం నాయకులు మాట్లాడుతూ. మెదక్ జిల్లాలోని సగరులందరూ కుటుంబ సమేతంగా ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని పిలుపునిచ్చారు.అలాగే రామాయంపేట పట్టణం మండల పరిధిలోని భక్తులు, ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ హాజరై ఈ మహోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలతో రామాయంపేట పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుండగా భక్తుల తరలింపుతో పట్టణమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకునేలా ఏర్పాట్లు సాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో పూజారితో పాటు సగర సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరపత్రాలు పంపిణీ

**నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు.**







**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జనవరి 11 (సూర్యరేఖ)**జిల్లా ఎస్పీడాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు సంక్రాంతి పండగ ను దృష్టిలో ఉంచుకుని నారాయణపేట పట్టణ కేంద్రంలో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విస్తృతంగా కాలనీల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ కరపత్రాలు ముద్రించి కాలనీలలో ప్రజలకు దొంగతనాల పట్ల అవగాహన కల్పించి కరపత్రాలు పంచడం జరిగింది.ఈ సందర్భంగా టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ....సంక్రాంతి పండగ సందర్భంగా పిల్లలకు సెలవులు ఉండటంతో పాటు పండగకు చాలా మంది ప్రజలు తమ స్వగ్రామాలకు, విహారయాత్రలకు వెళ్లే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు,తమ విలువైన వస్తువులు బంగారం వెండి,నగదు ఇంట్లో ఉంచరాదని మీకు దగ్గర్లోని నమ్మకమైన బ్యాంకులు లాకర్లు దాచుకోవాలని లేదా వెంట తీసుకువెళ్లాలని ఎస్ఐ సూచించారు. వేరే ఊరికి వెళ్లేవారు,పాలవారు, పేపర్ వారు రాకుండా ముందే వారికి సమాచారం ఇవ్వాలని ఇంట్లో లైట్ వేసి ఉంచాలని,ఇంటికి గట్టి తాళాలు వేసి పక్కాఇంటి వారికి లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని,ఇవ్వడం వల్ల మీఇంటిపై నిగా ఉంచి పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అలాగే ప్రయాణంలో ఉన్నవారు ప్రత్యేక జాగ్ర త్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎవరైన అపరిచిత వ్యక్తులు తిను బండారాలిస్తే తీసుకోరాదని లగేజ్ బ్యాగ్స్ విలువైన వస్తువులు జాగ్రత్తగా ఉంచుకోవాలని ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా దొంగతనాలని వారణపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను కాలనీల్లోని ప్రజలకు పంపిణీ చేశారు.అవ సరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వా లని,ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు.

**చైనా మాంజా విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు..**

చైనా మాంజా ద్వారా గాలిపటాలు ఎగరేస్తే చాలా మందికి గొంతు,చేతులు కట్ అయ్యే అవకాశం ఉన్నందున అలాగే జంతువులు తగిలి చనిపోయే ప్రమాదం ఉన్నందున చైనా మంజను గాలిపటాలు అమ్మే షాపులను తనిఖీ నిర్వహించి షాపుల యజమానులకు అవగా హన కల్పించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.ఎక్కడైనా ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో నారాయ ణపేట పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని ప్రజలకు భద్రతా సూచనలు అందచేశారు.

# లిటిల్ ఫ్లవర్ కళాశాలలో అలరించిన ఎల్ఎఫ్ పేస్ట్-26









**ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ యువనటుడు షణ్ముఖ్,ప్రముఖనటి యాష్మి**

**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)** లిటిల్ ఫ్లవర్ కళాశాలలో నిర్వహించిన ఎల్ఎఫ్ ఫెస్ట్ 26 కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. వేడుకకు కళాశాల డైరెక్టర్ రెవరెండ్ బ్రదర్ జాన్ అధ్యక్షత వహించగా,కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ జయంతిరెడ్డి సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ యువనటుడు షణ్ముఖ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.అలాగే ప్రముఖనటి యాస్మి కూడా ప్రత్యేక అతిథిగా పాల్గొని కార్యక్రమానికి మరింతకళని తీసుకువచ్చారు.ఈ సందర్భంగా "చైనాపీస్" సినిమా ట్రైలర్, "హరిచంద్ర కథ"వెబ్ సిరీస్ ట్రైలర్,"బ్యాంగ్ బాయ్స్"సినిమా ట్రైలర్ అత్యంత ఉత్సాహభరితంగా లాంచ్ చేయబడాయి.ఫెస్ట్‌లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వినోదాత్మక ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.వేడుకకు ట్విన్ సిటీస్ నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని ఘన విజయంగా నిలిపారు.మొత్తంగా ఎల్ఎఫ్ ఫెస్ట్ 26 విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ వినోదంసంస్కృతిని మేళవించిన ఒక స్మరణీయ కార్యక్రమంగా నిలిచింది.

## నేడు హిందూ జాగృతి సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..





**నాంపల్లి,హైదరాబాద్,జనవరి11(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ అన్నపూర్ణాదేవి ఆలయం వద్ద హిందూ జాగృతి సమితి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు మరియు స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని హిందూ జాగృతి సమితి బోడి అశోక్ కుమార్ యాదవ్ ఓప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి వారిలోని ప్రతిభను వెలికితీసే ప్రయత్నంలో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి గల వారు పోటీల్లో పాల్గొని సద్వినియోగం చేసుకోగలరని పిలుపునిచ్చారు.విద్యార్థి,యువతకు సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ చైతన్యవంతం చేస్తున్న ఈ తరుణంలో స్వామివివేకానంద జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి.

**మోటూరి శ్రీకాంత్ గుప్తా..**



**కామారెడ్డి,జనవరి11(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచి మున్సిపల్ చైర్మన్ పదవి కైవసం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ పాటను అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ గుప్తా అన్నారు.ఆదివారం మాజీ కౌన్సిలర్లతో మీడియా సమావేశం నిర్వహించారు.కామారెడ్డి మున్సిపల్ లో ఎన్నికల్లో అవినీతి రహిత కామారెడ్డి మున్సిపాలిటీ పాలన కోసం భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.గత ప్రభుత్వ హాయంలో ప్రభుత్వ,ప్రైవేటు భూములు కబ్జాలకు గురయ్యాయని ఆయన గుర్తు చేశారు.భారతీయ జనతా పార్టీ నుంచి గెలిచిన ఒక్క కౌన్సిలర్ కూడా అవినీతికి పాల్పడలేదని,అవినీతి ఆలోచన ఉన్నవాళ్లు భారతీయ జనతా పార్టీలో ఎక్కువ కాలం కొనసాగలేరని ఆయన అన్నారు.భూకబ్జాలు కావాలా అవినీతిరహిత అభివృద్ధి కావాలా పట్టణ ప్రజలు ఆలోచన చేసుకోవాలని ఆయన కామారెడ్డి ప్రజలను కోరారు.ఈ మీడియా సమావేశంలో మాజీ కౌన్సిలర్లు కాసర్ల శ్రీనివాస్,ఆకుల సుజిత భరత్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుద్వేల్ గంగపుత్రుల క్యాలెండర్ ఆవిష్కరణ..

**పాల్గొన్న తెలంగాణ ఫిషరీస్ సమైక్య చైర్మన్ మెట్టు సాయికుమార్**





**రాజేంద్రనగర్,జనవరి 11(సూర్యరేఖ)** నూతన ఏడాదిలో గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని తెలంగాణ ఫిషరీస్ సమైక్య చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు.బుద్వేల్ గంగపుత్ర సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఫిషరీస్ సమైక్య చైర్మన్ మెట్టు సాయికుమార్ పాల్గొని క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గంగపుత్రులు ఎలాంటి ఇబ్బందులు పడ్డ తన దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారానికి అన్ని విధాలా సహకరించడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో తెప్పోత్సవ చైర్మన్ మల్కు మహేందర్,తెపోత్సవ అధ్యక్షులు మంగిలిపల్లి రాజు ఎన్.సాయిబాబా బుద్వేల్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు డి.శ్రీనివాస్,వై.సునీల్,సీహెచ్ కైలాష్ డి.రాజు ఏ.యాదయ్య ఎన్.వెంకటయ్య పి.భిక్షపతి,ఏ.బాబయ్య ఏ.సత్యనారాయణ,ఏ.శ్రీరాములు,కుల సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో బీఆర్ఎస్ నేతలు పూడూరి జితేందర్ రెడ్డి పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై విజేతలకు బహుమతి ప్రధానం**

**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)** ఉప్పల్ సౌత్ స్వరూప రిషిస్కూల్ గ్రౌండ్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి,పిల్లి నాగరాజు,ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముగ్గుల పోటి బహుమతుల ప్రదానంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీసే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి సానుకూల సందేశం ఇస్తాయని పేర్కొన్నారు. సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందిస్తూ మహిళలకు వేదిక కల్పిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ రంగోలి పోటీల్లో అనేక మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల రంగోలీలతో ఆకట్టుకున్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అరటికాయల భాస్కర్,మేకల మధుసూదన్ రెడ్డి అన్య బాలకృష్ణ,పంగ మహేందర్ రెడ్డి,స్థానిక నాయకులు మహిళలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాలు గడుస్తున్న కానరాని స్వామి వివేకానంద విగ్రహం

**ప్రజల దగ్గర లక్షల్లో చందాడబ్బులు వసూళ్లు..**
**శిథి లావస్థకు చేరిన విగ్రహ స్థలం..**
**నారాయణపేటజిల్లా**





**ప్రతినిధి,జనవరి11(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా,మరికల్ మండల కేంద్రంలో ఒక వైపు 167వ,జాతీయ రహదారి,మరో పక్కఆత్మకూరు వెళ్లే రహదారి కూడలిలో స్వామి వివేకానందని విగ్రహం స్థాపన కోసం మరికల్ గ్రామానికి సంబంధించిన కొందరు యువకులు గత రెండు సంవత్సరాల క్రితం స్వామి వివేకానంద విగ్రహం కోసము ప్రజల నుండి లక్షలలో డబ్బులు వసూలు చేశారు.రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ స్థలం లో స్వామి వివేకానందని విగ్రహం కనబడుట లేదని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.స్వామి వివేకానందుడు విగ్రహం స్థాపన కోసం ప్రజలనుండి లక్షలలో చందా డబ్బులు వసూలు చేయడం జరిగింది.ఇప్పటి వరకు ఆస్థలంలో రూపు రేఖలు నోచుకోని స్వామి వివేకానందని విగ్రహం.చందా డబ్బులు వసూలు చేసిన వారు ఇప్పటికీ చెలించడం లేదు.ప్రతి సంవత్సరం గ్రామంలో మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో చేపట్టే స్వామివివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా స్వామి వివేకానందుని 163వ,జయంతి సందర్భంగా విగ్రహం కనబడుట లేదు.మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో ప్రతిసంవత్స రం వివేకానందుని యువజన వారోత్సవాలు జరుపుకుంటూ పోవడమే జరుగుతుంది కానీ, విగ్రహం కోసం ప్రజల నుండి వసూలుచేసిన చందా డబ్బులు ఎక్కడ ఎవరి దగ్గర ఉన్నాయి లక్షల డబ్బులు,అడిగే వారు లేక,విగ్రహ స్థలంలో నిర్మాణం స్తంభించిపోయింది

# ఆశావాదుల్లో రిజర్వేషన్ టెన్షన్

**కామారెడ్డి,జనవరి11(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాదుల్లో రిజర్వేషన్ టెన్షన్ మొదలైంది.తమ తమ వార్డుల్లో ఇప్పటివరకు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు దగ్గరయ్యారు. ఇప్పటివరకు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు చేయలేదు రిజర్వేషన్లు వచ్చాక తమ పరిస్థితి ఏంటి అని ఆలోచనలో పడ్డారు. కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ,అధికార కాంగ్రెస్ పార్టీ తోపాటు జనసేన పార్టీలు సిద్ధమవుతున్నాయి. టిపిసిసి అధ్యక్షుడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి కావడంతో మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు గుర్రాలకి టికెట్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం.ప్రతి వార్డులో సర్వేలు చేయించి ఫైనల్ చేస్తున్నట్లు సమాచారం. ప్రతి వార్డులో సర్వే చేయించి ఏ అభ్యర్థికి ప్రజల్లో ఆదరణ ఉంది చూసి గెలిచే వారి పేర్లను ఇన్చార్జి ద్వారానే ప్రకటించనున్నారు.భారత రాష్ట్ర సమితి పార్టీ కూడా ఎన్నికలు ప్రతిష్టాత్మక తీసుకున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రావడంతో అదే ఉత్సవంతో మున్సిపల్ ఎన్నికల్లో గెలవాలని మాజీ మంత్రి హరీష్ రావు,నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల మాజీ ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. భారతీయ జనతా పార్టీ బలమైన అభ్యర్థులను రంగంలోకి దించుతున్నట్లు సమాచారం గత మున్సిపల్ ఎన్నికల్లో 8స్థానాలు గెలుచుకోగా ఈసారి ఎలాగైనా కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో కామారెడ్డి మున్సిపల్ పై కాషాయ జెండా ఎగురవేయాలని స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి,కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు ప్రతిరోజు కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తూ ఎన్నికల్లో అనుసరించే విధానాలను కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు.తెలంగాణలో జనసేన పార్టీ కూడా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుందని ఆపార్టీ నాయకులు చెప్తున్నారు.జనసేన పార్టీకి



కామారెడ్డి బోధన్ ఆర్మూర్ ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో బలమైన కేడర్ తోపాటు పవన్ కళ్యాణ్ అభిమానులు ఉన్నారు.జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చేయబోతుందా లేక భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకుంటుందాఅనే అంశం పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజుల్లో క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో ఆశావాదుల్లో రిజర్వేషన్ టెన్షన్ మొదలైంది.

# కుమ్మరి కుంట వాసుల సమస్యల పరిష్కరించాలి

**ఎంపీ ఈటెల రాజేందర్ ని కలిసిన తెలంగాణ సంపత్**

**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ):**బీజేవైఎం రాష్ట్ర నాయకులు,తెలంగాణ సంపత్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.చిలుకానగర్ డివిజన్ పరిధిలోని కుమ్మరి కుంటరోడ్ నెంబర్- 5కాలనీ వాసులు కలిసి రోడ్, డ్రైనేజీ లైన్ మంజూరు చేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి విజ్ఞప్తి చేసి వినతిపత్రం అందజేశారు.ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందిస్తూ రోడ్డు,డ్రైనేజీ లైన్ మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ సంపత్ మాట్లాడుతూ... చిలుకానగర్ డివిజన్లోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.కుమ్మరి కుంట వాసులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి ఎంపీ దృష్టికి తీసుకెళ్లాలని కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి కుంట కాలనీవాసులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్..

**క్రికెట్ టోర్నమెంట్ విజేత రాజేంద్రనగర్ టీం..**
**విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**




**రాజేంద్రనగర్,జనవరి11(సూర్యరేఖ)** స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శనీయుడని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు.స్వామి వివేకానంద 163వ జయంతి సంధర్భంగా బీజేపీ రాజేంద్రనగర్ యువమోర్చ తరపున ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ కు రాజేంద్రనగర్ డివిజన్ నుంచి 15 టీంలు రావడం జరిగింది.10,11తేదీలలో టోర్నమెంట్ నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆయన చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. క్రీడల్లో గెలుపు,ఓటములు సమానంగా స్వీకరించాలని సూచించారు. రాజేంద్రనగర్ పాపియన్ టీం ఈ టోర్నమెంట్ విజేతగా నిలవడం,బుద్వేల్ సీనియర్ టీం రన్నర్స్ గా నిలిచారు.మాన్ అఫ్ ది మ్యాచ్ వంశీచారి,మాన్ అఫ్ ది సిరీస్ సృజన్,బెస్ట్ బౌలర్ హేమంత్,బెస్ట్ బ్యాట్స్ మాన్ విద్యాధర్,బెస్ట్ ఎమర్జింగ్ టీం వెంకటేశ్వరా యూత్ అస్సోసోసియేషన్ గా నిలిచారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ గోషామహల్ జిల్లా ఇంచార్జి వై.శ్రీధర్,జి. బాబురావు,పవన్ రాజ్,వై.గోపాల్ దయాకర్,ఎస్. పెంటయ్య యాదయ్య కిరణ్ సతీష్,రాజుభాయ్ సంతోష్ ప్రసాద్,మహేందర్ అరుణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో సంక్రాంతి పండుగ శోభ సంతరించుకుంది..



**ఖమ్మం,జనవరి11(సూర్యరేఖ)**తెల్లవారు జాము నుండే హరిదాసుల ఇళ్లలో గిల్లకు చేరి ఆట పాటలతో అలరిస్తూ బిక్షాటన చేస్తుండగా గంగిరెద్దులు వాకిల్లలోని రంగవల్లులపై చేరి ఆటలాడుతూ అలరిస్తున్నాయి.మరో పక్క బరిలో దిగేందుకు పందెం కోళ్లు కాలుదువ్వుతుండగా బరులు గీసిన పందెం రాయుల్లు పోటీలకు సిద్దమంటున్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకోని ప్రభుత్వం శనివారం నుండి సెలవులు ప్రకటించడంతో చదువుల కోసం ఇల్లకు దూరంగా ఉన్న విద్యార్థులు ఇళ్లకు చేరగా కొత్తగా పెళ్లయిన కూతుర్లు అల్లుల్లు ఇళ్లకు చేరుకోవడంతో ప్రతి ఇంట్లో సంక్రాంతి పండుగ వాతావరణం చోటు చేసుకుంది.ం

## హబ్సిగూడలో గాంధీ గిరిజనకాలనీలో పతంగుల పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకురాలు రజితరెడ్డి





**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)** కెసిఆర్ ఆశయాలకు అనుగుణం గా పనిచేస్తామని బీఆర్ఎస్ పార్టి రాష్ట్ర నాయకురాలు హబ్సిగూడ డివిజన్ రజితారెడ్డి తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని హబ్సిగూడ డివిజన్ లోని గాంధీ గిరిజనకాలనీలో రజితరెడ్డి ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం చిన్న పిల్లలకు ఉచితంగా పతంగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని ఉద్దేశంతో పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.చిన్న పిల్లలకు ఉచితంగా పతంగులను పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. పిల్లలు చైనా మంజను ఉపయోగించి ప్రాణాల మీదకి తెచ్చుకోకుండా, సాధారణ మాంజాను వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాంధి గిరిజనకాలనీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవినాయక్,నరేందర్ నాయక్,లింగనాయక్, కిషోర్ నాయక్,మహేందర్ నాయక్,మైనారిటీ నాయకులు నవాబ్ ఫైసల్ బాబు,నాని మహిళా నాయకులు సుగుణ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువుల వాడకంపై ఉద్యమం




**అఖండ శక్తిగా భరతావని...ఆర్ఎస్ఎస్ సంక్రాంతి ఉత్సవంలో మల్లికార్జున్**

**రాజేంద్రనగర్,జనవరి11(సూర్యరేఖ)** భారత ఆర్థిక వ్యవస్థను తిరుగులేని శక్తిగా మలచడానికి స్వదేశీ వస్తువులనే వాడాలన్న విషయంపై ప్రజలలో అవగాహన పెంచే కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ సహ ప్రాంత కార్యవాహ ఉప్పలంచ మల్లికార్జున్ పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఉప్పర్ పల్లి ఎడిఫై వరల్డ్ స్కూల్ వేదికగా ఆదివారం సంక్రాంతి ఉత్సవాలు జరిగాయి.భారీ స్థాయిలో జరగ్గా ఈ కార్యక్రమానికి వక్తగా హాజరైన మల్లికార్జున్ మాట్లాడుతూ...కుల,మత భేదం లేకుండా హిందూ సమాజాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లి ప్రపంచంలోనే మరింత ప్రచండ శక్తిగా ఎదగడానికి యువత నడుం కట్టాలని కోరారు. ప్రపంచానికి మొట్టమొదటగా సభ్యతను సంస్కృతిని జీవన విధానాన్ని నేర్పిన భారతదేశం మరోసారి బానిస నీడలలోకి వెళ్లకుండా ప్రపంచంలోనే ఒక అఖండ శక్తిగా నిలపడానికి పౌరులు ఆర్ఎస్ఎస్ తో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.స్వాభిమానం స్వదేశీ వస్తువుల ఉత్పత్తి అమ్మకం వాడకంపై ఆర్ఎస్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని మరింత విస్తృతం చేయాలని,భారత ప్రజలను జాగృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



ఎడిఫై వరల్డ్ స్కూల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దేవరంపల్లి రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం అనంతరం జరిగిన పద సంచాలను (రూట్ మార్చ్ లో)వందల సంఖ్యలో స్వయం సేవకులు పాల్గొన్నారు.

# స్వర్ణభారతి ట్రస్ట్ ఆడిటోరియంలో సంక్రాంతి ఉత్సవాల ప్రారంభం





**పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రముఖులు**

**శంషాబాద్,జనవరి11(సూర్యరేఖ)** సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిగగా సంక్రాంతి పండుగ నిలుస్తుందని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎంతో సంతోషంగా సంక్రాంతిని జరుపుకుంటారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని ముచ్చింతల్ స్వర్ణభారతి ట్రస్ట్ ఆడిటోరియంలో జరిగిన సంక్రాంతి ఉత్సవాలను భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పద్మశ్రీ గరికపాటి నరసింహారావు,సినీ నటుడు డాక్టర్ బ్రహ్మానందం,త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,బిజెపి అధ్యక్షుడు రామ్ చంద్రరావు,ఎంపీ కొండయ్య విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ...సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను వెంకయ్యనాయుడు సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలుగు ప్రజలు సంక్రాంతి పండుగను ఉత్సాహంగా జరుపుకుంటారని పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్‌ను హైదరాబాద్‌లో కలపొద్దు

**రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్లను సైబరాబాద్ కార్పోరేషన్ లో కలుపాలి..**

**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌ను కోరిన జేఏసీ నాయకులు**

**రాజేంద్రనగర్,జనవరి11(సూర్యరేఖ)** ప్రజల అభిప్రాయాలను దృష్టిలోకి తీసుకొని రాజేంద్ర నగర్ అత్తాపూర్ సర్కిళ్లను హైదరాబాద్ కార్పోరేషన్ లో కలుపొద్దని,సైబరాబాద్ కార్పోరేషన్ లో కలుపాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ను రాజేంద్రనగర్ జేఏసీ తరపున పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో కోరారు.ఈ మేరకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. డివిజన్ల పునర్విభజనలో రాజేంద్రనగర్ నియోజక వర్గాన్ని మూడు ముక్కలు చేసారని వివరించారు. ఎల్బీనగర్, మహేశ్వరం రాజేంద్రనగర్ శేర్లింగం పల్లి నియోజకవర్గా లతో కూడిన సైబరాబాద్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు.దీంతో పాటు రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లను సైబరాబాద్ కార్పోరేషన్ లో కలుపాల్సిన ఆవశ్యకతను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. హైదరాబాద్ కార్పోరేషన్ కలపడం వల్ల ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిపోతామని ఎమ్మెల్యేకు వివరించారు. రాజేంద్రనగర్ జోన్‌ను సైబరాబాద్ కార్పొరేషన్ లోనే కలపాలని,పోలీస్ డివిజన్లను కూడా సైబరాబాద్‌లోనే ఉంచాలన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి సహకరించాలని కోరారు.ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించి సీఎం దృష్టికి విషయం తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు వివరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన



జయప్రకాష్,పోరెడ్డి ధర్మారెడ్డి,ఎస్.వెంకటేష్,కోలన్ సుభాష్ రెడ్డి,సిపిఐ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు,నర్సింహారెడ్డి డి.రమేష్ ముదిరాజ్, జహీరుద్దీన్ ముక్రంఖాన్ జీవన్ దాస్,ఎడ్లకాడి సూర్యఓ, చిరంజీవి,చిన్న, అహమ్మద్ మద్ పటేల్, గిరిబాబు,సాయిగౌడ్ ఆనంద్ గౌడ్,రాజేష్ యాదవ్,భూదేవిరెడ్డి రవీందర్ దేవదాస్,జగదీష్, ఉదయ్ కిరణ్ రెడ్డి,శరత్ గౌడ్,సుమన్, శేఖర్,ఆదిత్య అశ్వక్ మైసిరెడ్డి మధు, ప్రకాష్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కూడారై మహోత్సవం

**మందమర్రి,జనవరి11(సూర్యరేఖ)**పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో 'కూడారై' మహోత్సవాన్ని భక్తిప్రవత్తులతో నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక వాహన సేవ నిర్వహించారు.ఈ సందర్భంగా108 గంగాళలో పాయస ప్రసాదాలను పెట్టి శంఖు,దేవతామూర్తులకు నైవేద్యంగా సమర్పించారు.అనంతరం అర్చకులు అనంతాచార్యులు నరసింహశాస్త్రి ఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,విష్ణు సహస్రనామ



పారాయణం,తిరుప్పావై పఠనం అర్చనాది కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా



దేవతామూర్తులను దర్శించుకునేందుకు మహిళా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## పాత బస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షుడిగా వడ్లకొండ కనుకయ్యగౌడ్ జయకేతనం..



**మందమర్రి,జనవరి11(సూర్యరేఖ)**మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ వ్యాపారస్తుల సంఘం నూతన అధ్యక్షునిగా వడ్లకొండ కనకయ్యగౌడ్ విజయ కేతనం ఎగురవేశారు.పట్టణంలోని హైదరాబాద్ కృష్ణవేణి పాఠశాలలో ఆదివారం నిర్వహించిన వ్యాపార సంఘం ఎన్నికల్లో కనకయ్యగౌడ్ తన సమీప ప్రత్యర్థిపై 32ఓట్ల ఆధిక్యంతో విజయ కేతనం ఎగురవేశారు.అధ్యక్ష పదవి కోసం నలుగురు పోటీ పడగా అనూహ్యంగా కనకయ్య విజయం సాధించారు.ఉదయం 8నుండి మధ్యాహ్నం1గంట వరకు పోలింగ్ నిర్వహించారు.మొత్తం 343 మంది వ్యాపార ఓటర్లు ఉండగా 335 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా అధ్యక్ష పదవికి వడ్లకొండ కనకయ్య,రమేష్,శ్రీధర్,శివ,లు పోటీపడ్డారు.గెలుపు కోసం ఎవరికి వారు గత వారం రోజులుగా ముమ్మర ప్రచారం చేపట్టారు. పోలింగ్ అనంతరం 2గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టగా కనకయ్యగౌడ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కనకయ్యగౌడ్ మాట్లాడుతూ...నా విజయానికి కృషి చేసిన వ్యాపారులకు కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపారస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని,వ్యాపారస్తులకు అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి పాటు పడతానని ఆయన స్పష్టం చేశారు.అనంతరం విజయ ర్యాలీగా ప్రతిషాపుకు స్వయంగా వెళ్లి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ ర్యాలీలో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉడ్మల్ గిద్ద గ్రామంలో యూపీఎల్ సీజన్ 4 ప్రారంభం



**రాజేంద్రనగర్,జనవరి11(సూర్యరేఖ):**క్రీడా పోటీల వల్ల మానసిక ఉల్లాసం ఆత్మవిశ్వాసం,స్నేహభావం,ఒత్తిడి తగ్గడం,శారీరిక దృఢత్వం లాంటి ప్రయోజనాలు కలుగుతాయని రిటైడ్ టీచర్,మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి అన్నారు.ఉడ్మల్ గిద్ద గ్రామంలో యూపీఎల్ సీజన్ - 4 క్రికెట్ మ్యాచ్ రిటైర్డ్ టీచర్,మాజీ సర్పంచ్,గ్రామ పెద్దలు జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు గోపాల్,పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ,సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ గ్రామ కార్యదర్శి,ఉపసర్పంచ్ తాయప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మిరెడ్డి,వీరప్ప,వార్డు సభ్యులు భీంశప్ప హన్మంతు రాములు,మహేశ్వర్ కృష్ణ,సీపీఎం నాయకులు ప్రకాష్,మల్లేష్ సీపీఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు బాల్ రాజ్,సీనియర్ క్రికెటర్ అంజి ఆర్గనైజర్లు యం.రవి యం.నరసింహ,కిందింటి రమేష్,ఎల్.రమేష్ తో వివిధ టీమ్ ల క్యాప్టెన్లు, ప్లేయర్లు,గ్రామ యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు .

## పేకాట,కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు..

**సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి..**

**మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు**



**మెదక్,జనవరి11 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా పరిధిలో పేకాట,కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ తరహా అక్రమ కార్యకలాపాలు శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు.అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని,అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిరంతర వాహన తనిఖీలు, రాత్రిపగలు గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.అలాగే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా డయల్100 ద్వారా గానీ పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగా తక్షణమే చర్యలు చేపడతామని సమాచారం ఇచ్చిన వారి పేర్లు,వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆయన హామీ ఇచ్చారు.శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని,చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.



## చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి బోల్డ్ నిర్ణయాల వరకు.. తేజస్వి మదివాడ చెప్పిన జీవిత పాఠాలు

చిన్న వయసులోనే సినిమాల్లో అడుగుపెట్టి, క్రమంగా హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి తేజస్వి మదివాడ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, హార్ట్ అటాక్, పండగ చేస్కో వంటి విజయవంతమైన సినిమాల్లో కీలక పాత్రల్లో కనిపించిన ఆమె, ఆ తర్వాత కేరింత, ఐస్ క్రీమ్ లాంటి చిత్రాలతో హీరోయిన్‌గా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ఐస్ క్రీమ్ సినిమాలో ఆమె చేసిన డిఫరెంట్ రోల్ అప్పట్లో పెద్ద చర్చకే దారి తీసింది.కొన్ని సినిమాలు, వెబ్ సిరీస్‌లు, టాక్ షోలతో బిజీగా కనిపించిన తేజస్వి ఇటీవల పెద్దగా తెరపై కనిపించకపోయినా, ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఒక ఇంటర్వ్యూలో ఆమె తన కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనుభవాలను చాలా ఓపెన్‌గా పంచుకుంది. 33 ఏళ్ల వయసులోనూ ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టానని, జిమ్‌లో కష్టపడి తనను తాను మార్చుకున్నానని తేజస్వి చెప్పింది. విదేశీ ట్రిప్స్‌లో బికినీ ఫోటోషూట్లు చేయడం, కిస్సింగ్ సన్నివేశాల్లో నటించడం వంటి విషయాలు తన ప్రొఫెషన్‌లో భాగమే తప్ప వ్యక్తిగతంగా వేరే అర్థం లేదని స్పష్టం చేసింది. తాను అమాయకురాలిని కాదని, తన జీవితం గురించి స్పష్టత ఉన్న వ్యక్తినని కూడా ఆమె పేర్కొంది. అలాగే, బిగ్ బాస్ షోపై కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 2017లో ఆ షోలో పాల్గొనడం తన కెరీర్‌కు పెద్దగా ఉపయోగపడలేదని, అప్పటి మానసిక ఒత్తిడి వల్ల దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉండాల్సి వచ్చిందని వెల్లడించింది. ఆ దశలో తన మెంటల్ స్టేట్‌ను ఎవరూ అర్థం చేసుకోలేదని, ఆ ప్రభావం వ్యక్తిగత జీవితంపై కూడా పడిందని చెప్పింది. పరిస్థితులు ఇంత తీవ్రంగా మారడంతో ఇండియా వదిలి వెళ్లాలనే ఆలోచన కూడా వచ్చినట్టు తేజస్వి భావోద్వేగంగా చెప్పుకొచ్చింది. ఇక పరిశ్రమలో కమిట్‌మెంట్స్ అంశంపై మాట్లాడిన తేజస్వి, తనను నేరుగా ఎవరూ అడగలేదని తెలిపింది. అయితే కెరీర్ ప్రారంభ దశలో కొన్ని అసౌకర్యకర పరిస్థితులను ఎదుర్కొన్నానని, కానీ తన స్పష్టమైన వ్యక్తిత్వం, ధైర్యంగా మాట్లాడే స్వభావమే తనను ఇలాంటి వాటి నుంచి కాపాడిందని చెప్పింది. ఇలాంటి సమస్యలు సినిమా పరిశ్రమకే పరిమితం కాదని, ఏ రంగంలోనైనా ఉంటాయని, వాటిని ఎదుర్కొనే బాధ్యత ప్రతి ఒక్కరిదేనని ఆమె అభిప్రాయపడింది. మొత్తంగా చూస్తే, తేజస్వి మదివాడ జీవితం కేవలం సినిమాలకే పరిమితం కాకుండా, అనుభవాలతో నిండిన ఒక ప్రయాణంలా కనిపిస్తోంది. కెరీర్‌లో వచ్చిన ఎత్తుపల్లాలు, వ్యక్తిగత పోరాటాల గురించి ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు చాలా మందికి ప్రేరణగా మారుతున్నాయి.



## ‘ఖైదీ 150‘ తర్వాత ‘మన శంకర వరప్రసాద్ గారు‘ రికార్డ్

మెగాస్టార్ చిరంజీవి నటించిన ‘మన శంకర వరప్రసాద్ గారు’ ప్రీమియర్ షోల విషయంలో దుమ్మురేపుతున్నాడు. హైదరాబాద్‌లో ఏకంగా 200 స్క్రీన్స్‌లలో ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు. రూ. 600 టికెట్ ఉన్నప్పటికీ దాదాపు అన్ని థియేటర్స్ హౌస్‌ఫుల్ అయ్యాయి. ఆపై నార్త్ అమెరికాలో కూడా టికెట్స్ బుకింగ్ జోరు కనిపిస్తుంది. ఈ క్రమంలో తాజాగా చిత్ర యూనిట్ ఒక పోస్టర్‌ను విడుదల చేసింది. అమెరికాలో కేవలం ప్రీమియర్స్ ద్వారానే 9 లక్షల డాలర్లు (రూ. 8.12కోట్లు) కలెక్ట్ చేసినట్లు ప్రకటించారు. 1మిలియన్ మార్క్ కూడా చేరవచ్చని తెలుస్తోంది. దీంతో చిరంజీవి కెరీర్‌లో మరో అతిపెద్ద ఓవర్సీస్ ఓపెనింగ్‌గా ఈ మూవీ రికార్డ్ క్రియేట్ చేసింది. ‘మన శంకర వరప్రసాద్ గారు’ అమెరికా ప్రీమియర్స్‌లో సత్తా చాటుతున్నాడు. ప్రీమియర్స్ కలెక్షన్స్ పరంగా చిరు కెరీర్‌లో రెండో చిత్రంగా నిలిచింది. మొదటి స్థానంలో ఖైదీ 150 మూవీ ఉంది. చిరు రీఎంట్రీ మూవీ కావడంతో కేవలం ప్రీమియర్స్ ద్వారా 1.25 మిలియన్ డాలర్స్ వచ్చాయి. ఆ తర్వాత అంతటి రేంజ్ ఓపెనింగ్స్ కలెక్షన్స్ ‘మన శంకర వరప్రసాద్ గారు’ మూవీకి దక్కింది. అయితే, చిరు హిట్ సినిమా వాల్తేరు వీరయ్య కూడా 6 లక్షల డాలర్ల వద్దే ఆగిపోయింది. సంక్రాంతి పండుగ కాబట్టి చిరు సినిమాకు పాజిటీవ్ టాక్ వస్తే తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ కలెక్షన్స్ రాబట్టిన చిత్రంగా ‘మన శంకర వరప్రసాద్ గారు’ నిలిచే ఛాన్స్ ఉంది.

## ‘నారీ నారీ నడుమ మురారి‘ అదిరిపోయేలా ట్రైలర్




శర్వానంద్ నటిస్తున్న ‘నారీ నారీ నడుమ మురారి‘ మూవీ ట్రైలర్ తాజాగా విడుదలైంది. సంక్రాంతి కానుకగా జనవరి 14న సాయంత్రం 5:49 గంటలకు థియేటర్లలో విడుదలకానుంది. ఈ మూవీని దర్శకులు రామ్ అబ్బరాజు తెరకెక్కించగా.. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. ఇందులో సంయుక్త, సాక్షీ వైద్య హీరోయిన్లుగా నటించారు. వివాహ భోజనంబు, సామజవరగమన వంటి సినిమాలకు దర్శకుడిగా పనిచేసిన రామ్ అబ్బరాజు తొలిసారి సంక్రాంతి రేసులో ఉన్నారు. ఈ మూవీలో శ్రీవిష్ణు అతిథి పాత్రలో కనిపించనున్నారు.

## నవీన్ పోలిశెట్టికి ‘అనగనగా ఒక రాజు’ అగ్ని పరీక్ష.. సినిమా సినిమాకి అంత గ్యాప్ ఎందుకు అంటే..!



తెలుగు సినిమా రంగంలో తనదైన స్టైల్‌తో దూసుకెళ్తున్న యువ నటుడు నవీన్ పోలిశెట్టి, “తక్కువ సినిమాలు ఎక్కువ ప్రభావం” అనే విధానంతో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నాడు. ఒక్కో సినిమా మధ్య ఎక్కువ విరామం తీసుకున్నా, వచ్చిన ప్రతీసారి ప్రేక్షకులను కొత్తదనంతో పలకరించడం అతని బలంగా మారింది. ‘ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ’తో వినూత్నమైన క్రైమ్‌కామెడీని పరిచయం చేసిన నవీన్, ‘జాతిరత్నాలు’తో మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. ఆపై ‘మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి’తో క్లాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుని తన పరిధిని మరింత విస్తరించాడు.ఇప్పుడు సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదలకు సిద్ధమైన ‘అనగనగా ఒక రాజు’పై అంచనాలు పెరిగిపోతున్నాయి. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో, మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో గోదావరి ప్రాంతానికి చెందిన యువకుడిగా నవీన్ కనిపించనున్నాడు. ట్రైలర్‌లో కనిపించిన స్థానిక యాస, సహజమైన హాస్యం, టైమింగ్ ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో నవీన్ తన కెరీర్ దృష్టికోణాన్ని స్పష్టంగా వివరించాడు. సినిమాల మధ్య గ్యాప్‌లపై వస్తున్న ప్రశ్నలకు సమాధానంగా, ప్రేక్షకుడు థియేటర్‌లో పెట్టే ప్రతి రూపాయి విలువైనదేనని, అందుకే కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటానని చెప్పాడు. ముంబయిలో అవకాశాల కోసం తిరిగిన రోజుల్లో సినిమా చూడటానికీ డబ్బులు లేక ఇబ్బంది పడ్డ అనుభవాలు తనలో ఇప్పటికీ ఉన్నాయని, అప్పటి బాధే తనను ఇంకా బాధ్యతాయుతంగా ఆలోచించేలా చేస్తుందని తెలిపాడు. తన మొదటి రోజుల గురించి మాట్లాడుతూ, నటనను కెరీర్‌గా ఎంచుకున్నప్పుడు ఇంట్లో అభిప్రాయ భేదాలు వచ్చాయని, ముఖ్యంగా నాన్నతో జరిగిన చర్చలు కష్టంగా అనిపించాయని గుర్తు చేసుకున్నాడు. అవకాశాలు దొరకని సమయంలో ఆ ఒత్తిడి ఎక్కువైందని, కానీ ఆ దశలో అమ్మ తనకు అండగా నిలిచిందని భావోద్వేగంగా చెప్పాడు. “ఆమెనే నా ఎనర్జీ” అంటూ తల్లికి కృతజ్ఞతలు తెలిపాడు. సినిమాల విషయానికి వస్తే, ఎస్.ఎస్. రాజమౌళి, రాజ్‌కుమార్ హిరానీ, జోయా అక్తర్ లాంటి దర్శకులతో పనిచేయాలన్న కోరిక ఉందని చెప్పిన నవీన్, తనకు ప్రేరణనిచ్చే వ్యక్తులుగా ఎంఎస్ ధోనీ, లియోనెల్ మెస్సీలను ప్రస్తావించాడు. ఒత్తిడిని ప్రశాంతంగా ఎదుర్కొనే వారి తత్వమే తనకు ఇష్టమని అన్నాడు. ఒక సినిమా ఒప్పుకున్నాక స్క్రిప్ట్ నుంచి డాన్స్ వరకు ప్రతి అంశంలో పూర్తిగా లీనమవుతానని, అదే సమయంలో పని మీద మునిగిపోవడం వల్ల వ్యక్తిగత జీవితంలో కొన్ని దూరాలు పెరిగాయని కూడా నిజాయితీగా ఒప్పుకున్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,